సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 27 ఫిబ్రవరి 2024 : పేజీలు 10

### ఎస్టీపీలను ట్రయల్ రన్‌కి

# సిద్ధం చేయండి

**జలమండలి అధికారులను ఆదేశించిన ఎండీ సుదర్శన్ రెడ్డి**



జలమండలి నిర్మిస్తున్న పలు ఎస్టీపీలను ఎండీ సుదర్శన్ రెడ్డి సందర్శించారు. ఫతేనగర్, ఖాజాకుంట, మియాపూర్ పటేల్ చెరువు దగ్గర నిర్మిస్తున్న మురుగు నీటి శుద్ధి కేంద్రాల్ని ఆయన.. జలమండలి అధికారులతో కలిసి సందర్శించారు. ఎండీ మాట్లాడుతూ.. ఎస్టీపీల నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ట్రయల్ నిర్వహించాలన్నారు. ట్రయల్ రన్ అనంతరం ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మిగతా ప్రాంతాల్లో నిర్మాణంలో తుది దశలో ఉన్న ఎస్టీపీలను సైతం త్వరగా పూర్తి చేయాలన్నారు. చిన్న చిన్న సివల్ వర్క్స్, గార్డెనింగ్, పెయింటింగ్ లాంటి పనుల్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి వాటిని కూడా ట్రయల్ రన్ కు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, సీజీఎం పద్మజ, ఇతర అధికారులతో పాటు.. నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## దేశ స్వాతంత్ర్య పోరాటంలో సావర్కర్ పాత్ర మరవలేనిది

### - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :

బ్రిటీష్ వారి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయులలో వినాయక్ దామోదర వీర సావర్కర్ ముఖ్యుడని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి మరియు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ప్రశంసించారు. సోమవారం వీర సావర్కర్ జయంతి సంధర్భంగా కాచిగూడ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సంధర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం సావర్కర్ చేసిన కృషి మరువలేనిదని కిషన్ రెడ్డి అన్నారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ... 1857 వ సంవత్సరంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా జరిగిన సిపాయిల తిరుగుబాటును తోలి స్వాతంత్ర సంగ్రామమని వీర సావర్కర్ అన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, నేతలు సూర్య ప్రకాష్ సింగ్, వినోద్ యాదవ్, శ్యామ్ రాజ్, రమేష్ యాదవ్, రవీందర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు, రైతుబీమా కుంభకోణం

- ఇద్దరిని అరెస్టు చేసిన సైబరాబాద్ పోలీసులు
- వివరాలను వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి



మాదాపూర్,మేజర్ న్యూస్ : రైతుబంధు, రైతుబీమా కుంభకోణంలో రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండల వ్యవసాయ విస్తరణ అధికారి గోరేటి శ్రీశైలంతోపాటు మరో వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మిగతా 2లో

## ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్, కమిషనర్ కు విన్నవిస్తూ అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగరంలోని ప్రజలకు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు వచ్చిన విన్నపాలను వారం రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వ్యక్తిగత సమస్యల పై ఎక్కువ విన్నపాలు వస్తున్నట్లు వివరించారు. మిగతా 2లో

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఐఎస్ సదన్ డివిజన్ లోని గవర్నమెంట్ ప్రెస్ కాలనీ, బాలాజీ నగర్ కాలనీ లో నూతన సీసీ రోడ్డు పనులను హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ యాఖుత్ పుర నియోజకవర్గం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించడం జరిగింది. మిగతా 2లో

## మార్చి,3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంను సమన్వయంతో

# విజయవంతం చేయాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సిటీ బ్యూరో,మేజర్‌న్యూస్ఃమార్చి,3వ తేదిన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంను సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పల్స్ పోలియో కార్యక్రమంపై నిర్వహించిన జిల్లా టాస్క్‌ఫోర్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మార్చి,3వ తేదిన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డనుంచి 5సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పని సరిగ్గా చ్కులు వేయాలని,బూత్ ఆక్టివిటీ మరుసటి మూడు రోజులు (మార్చి,4,5,6 తేదిల్లో) ఇంటింటికి వెళ్ళి చిన్నారులకు పోలియో చుక్కల మందును వేయాలన్నారు. ప్రతి పాఠశాలలో, ప్రార్థనా మందిరంలో,పల్స్ పోలియో చుక్కల గురించి అవగాహన కల్పించాలని, మసీదు, చర్చిలు, దేవాలయాల్లో ఉన్న లౌడ్ స్పీకర్స్‌ద్వారాకూడ పల్స్ పోలియో గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఆశా,ఏ.ఎన్.ఎం.,అంగన్‌వాడి టీచర్లు,ఆయాలు,శాఖల అధికారులు కార్యక్రమ నిర్వహణలో చురుగ్గా పాల్గొని,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. హైదరాబాద్ జిల్లాలోని సినిమా థియేటర్లలో పల్స్ పోలియో కార్యక్రమం గురించి వీడియో ప్రదర్శించాలని, పల్స్ పోలియో కార్యక్రమ సందర్భంగా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. నర్సింగ్ పారా మెడికల్ విద్యార్థిని, విద్యార్థులతోపాటు స్వచ్ఛంధ సంస్థలుసైతం తీసుకోవాలని, జిల్లాను పోలియో రహిత జిల్లాగా మార్చేందుకు ఐదు సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని ఆయన కోరారు. ప్రారంభంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ సీనియర్ సర్వలెన్స్ మెడికల్ ఆఫీసర్ డా. మురారి పల్స్ పోలియో వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జ్ వైద్య,ఆరోగ్య శాఖాధికారి డా. శ్రీకళ, జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,అదనపు జిల్లా వైద్య అరోగ్య శాఖాధికారిణి డా. జయ మాలిని,సీనియర్ పబ్లిక్ హెల్త్ అధికారులు, సి.డి.పి.ఓ.లు,జిల్లా మైనార్టి,సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి రాములు, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన....దూద్ బోలి బాబు సేవాశ్రమ వజ్రోత్సవాలు

### ముఖ్యఅతిథిగా హాజరైన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి



చార్మినార్ మేజర్ న్యూస్:దూద్ బోలి బాబు సేవాశ్రమ వజ్రోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి సేవాశ్రమ అధ్యక్షులు సి అశోక్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని త్రివుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వజ్రోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ నిజాం హయాంలో మాతృాఏభాష వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తున్న తరుణంలో మాతృాఏభాష తెలుగులో బాలికల కోసం ప్రత్యేక పాఠశాల తెరవాలని స్వాతంత్రానికి పూర్వమే వచ్చిన ఆలోచనతో ఈ బావూ సేవాశ్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని ఆయన కొనియాడారు ప్రస్తుతం అశోక్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా బావు సేవాశ్రమ0 అంచలంచలుగా ఎదగడం అభినందనీయం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తెలుగు మాధ్యమంతో పాటు ఇంగ్లీష్ మాధ్యమం ఇంటర్ కళాశాల ఏర్పాటు చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు ప్రభుత్వాలు మాతృాఏభాషలలో నడుస్తున్న ప్రైవేటు పాఠశాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు గతంలో ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వం ఏడేడు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేదని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం అవి భర్తీ చేయకపోవడంతో బావూ సేవాశ్రమంలో కేవలం ఒక ఏడేడు పోస్ట్ ఉపాధ్యాయురాలు మాత్రమే ఉందని ఆయన తెలిపారు పురాణ ఫుల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని ఆయన తెలిపారు తాను కూడా ఇదే పాఠశాలలో చదివి 20 సంవత్సరాలుగా కార్పొరేటర్ గా ఎదిగానని ప్రస్తుతం ఉన్న విద్యార్థులు కూడా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి డాక్టర్లు ఇంజనీర్లతో పాటు ఐఏఎస్ ఐపీఎస్ లుగా ఎదగాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సేవాశ్రమ కార్యదర్శి విజయపాల్ పాండే ఉపాధ్యక్షులు బాలకృాఎష్ణ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి సంయుక్త కార్యదర్శి రామారావు కోశాధికారి నాగేశ్వరరావు బావు సేవాశ్రమ అనుబంధ సంస్థ ప్రతినిధులు రమేష్ దుబే హనుమంతరావు రాధామణి సుమిత్ర ల తో పాటు .రాకేష్ తివారి. రాజేందప్రస్రాద్ బజరంగ్దళ్ ప్రతినిధి. సూర్య కుమార్ శుక్లా. రాజేష్ కుమార్ వర్మ. దోరేటి ఆనంద్ గుప్తా వెంకటాచల ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు విద్యార్థినులు చేసిన సాంస్కృాఏతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి

# ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై బిజెపి శ్రేణుల ఫిర్యాదు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల, చేరువులు పార్కుల ఆక్రమణ అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన, చర్యలు తీసుకోవడం లేదని, తక్షణమే ఆక్రమణ అక్రమ నిర్మాణాలు పరిచర్యలు తీసుకొని సంబంధిత అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో సోమవారం బీజేపీ శ్రేణులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సదర్భంగా బీజేపీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు చెరువులు పార్కుల్లో యదేచ్ఛగా గత బిఆర్ఎస్ పాలకులు తప్పులు ప్రస్తుతం సాగుతున్న కట్టడి చేయాల్సిన మున్సిపల్ రెవెన్యూ ఇరిగేషన్ హెచ్ఎండి అధికారులు వారికి వత్తాసు పలకడం అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఇంకా బిఆర్ఎస్ నాయకులు అవే కొనసాగడం కాంగ్రెస్ పార్టీ ఆసమర్ధ వైఖరిగా అధికారులు, కబ్జా రాయలు చూస్తున్నారని అన్నారు. ఎర్రకుంట చెరువు ఆక్రమణ, అక్రమ అనుమతుల, నిర్మాణానికి సహకరించిన బిఆర్ఎస్ నాయకులపై విచారణ జరిపి చర్యలు తీసుకొని చెరువులు కాపాడాలని డిమాండ్ చేసారు. మిగతా సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూములు చెరువులు పార్కులు ఆక్రమణ అక్రమ అనుమతులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజాస్తులు కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అరుణ్ రావు, 32 డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పిబి శ్రీనివాస్, ప్రసాద్ రాజు, ఈశ్వర్ రెడ్డి, ముఖేష్ పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుంచి ఆర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు తగిన ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పరిష్కారం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని వివిధ ప్రాంతాలకు చెందిన 132 మందినుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఏప్పటికప్పుడు ఫిర్యాదులను అప్పుడే పరిష్కిరించాలని,వివిధ శాఖల అధికారులు,మండలాల తహసిల్దార్లతో మాట్లాడి,వారి పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను వెంటనే ఏలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆయన చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో 132 ఆర్జీలురాగా, వాటిలో 117 గృహ నిర్మాణ శాఖకు,15 ఇతర శాఖలకు సంబంధించినవి వచ్చినట్లు జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు,తహసిల్దార్లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతుబంధు, రైతుబీమా కుంభకోణం

***మొదటిపేజీ తరువాయి...*** ఏఈవోతోపాటు క్యాబ్ డ్రైవర్ ఓదెల వీరాస్వామిని అదుపులోకి తీసుకున్నట్లు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి తెలిపారు.ఏఈవో శ్రీశైలం కొందుర్గ్ మండలంలోని కొన్ని గ్రామాలకు ఇన్చార్జ్గా ఉన్నారని, రైతులు చనిపోయినట్లు ధ్రువపత్రాలు పెట్టి నిధులు మళ్లించుకున్నట్లు గుర్తించామన్నారు. అమాయకులను అక్ష్యంగా చేసుకుని ఫేక్ డాక్యుమెట్లు తయారు చేస్తున్నారని తెలిపారు. చనిపోయిన వారి పేరుతో రెండోసారి డబ్బులు తీసుకుంటారని పేర్కొన్నారు. గత నాలుగేండ్లుగా 20 మంది రైతుల పేరుతో రూ.2 కోట్లు కాజేశారని వెల్లడించారు. ఫోర్జరీ చేస్తున్నారని గ్రహించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు.రంగారెడ్డి జిల్లా షాద్నగర్ మండలం కొందుర్గు మండల వ్యవసాయ శాఖ పరిధిలోనూ రైతుబంధు నిధులు పక్కదారి పట్టినట్టు తెలిసింది. రైతుల పేరిట నకిలీ పత్రాలను సృాఎష్టించి వాటికి బ్యాంకు ఖాతాలు తెరిచి నిధులను దుర్వినియోగం చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా రైతు బీమా సొమ్మునూ కాజేసినట్టు తెలుస్తున్నది. ఒకే ఖాతాకు రైతుబంధు, రైతుబీమా నిధులు వెల్లడంతో అనుమానం వచ్చిన సంబంధిత శాఖ అధికారులు లోతుగా విచారిస్తున్నారు.

## ప్రజావాణి ఆర్జీల సత్వర పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

***మొదటిపేజీ తరువాయి...*** సమస్య పరిష్కారం అయినట్లు అర్జీదారునికి లేఖ పూర్వకంగా తెలియ జేస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా హెడ్ ఆఫీస్ లో వివిధ శాఖల కు సంబంధించిన 70 విన్నపాలు రాగా వాటిని సంబంధిత అధికారులకు పరిష్కారం కోసం పంపించారు. అదే విధంగా జోనల్, సర్కిళ్లలో కలిసి మొత్తం 87 విన్నపాలు అందగా మొత్తం 157 విన్నపాలు అందాయని తెలిపారు. ప్రజావాణి కి ముందుగా కమిషనర్ రోనాల్డ్ రోజ్ ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా నగర ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ రాజేందప్రస్రాద్ నాయక్, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, చంద్రకాంత రెడ్డి, యాదగిరి రావు, జయరాజ్ కెన్నెడీ, గీతా రాధిక, ఎస్టేట్ డైరెక్టర్ మహమ్మద్ బాషా, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

***మొదటిపేజీ తరువాయి...*** ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మధుకర్ రెడ్డి సింగరేణి గుడిసెల్లో వాటర్ లైన్ మరియు కరెంట్, సిసి రోడ్లు సమస్యలు ఉన్నాయని ఎంపీ కి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సుందరావు, శేఖర్ రెడ్డి, విజయకుమార్, జితేందర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నవీన్ రెడ్డి ,మహేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.

## గచ్చిబౌలి రాడిసన్ హెూటల్‌లో డ్రగ్స్ కలకలం

**మంజీరా గ్రూప్ డైరెక్టర్ వివేకానంద,మరో ఇద్దరినీ అదుపులోకి తీసుకున్న పోలీసులు**




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : హైదరాబాద్ గచ్చిబౌలిలోని రాడిసన్ హోటల్లో డ్రగ్స్ కలకలం రేగింది. ఆదివారం రాత్ర రాడిసన్ బ్లూ హోటల్లో డ్రగ్స్ పార్టీ జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో ఎస్‌ఓటీ పోలీసులతో దాడి చేశామని, అప్పటికే హోటల్ నుంచి నిందితులు పరారయ్యారని అన్నారు. గచ్చిబౌలి రాడిసన్ బ్లూ హోటల్లో మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన కేసు వివరాలను ఆయన వెల్లడించారు. అయితే కొంత సమాచారంతో రాడిసన్, మంజీరా గ్రూప్ డైరెక్టర్ వివేకానంద ఇంటికి పోలీసులు వెళ్లారని, ఇంటికి వెళ్లిన సమయంలో పోలీసుల విచారణకు సహకరించకుండా ఆయన కొంత ఇబ్బంది పెట్టారని, మంజీర గ్రూప్స్ డైరెక్టర్ వివేకానందను అదుపులోకి తీసుకొని డ్రగ్స్ టెస్ట్ చేసినట్లు తెలిపారు.ఈ టెస్టో వివేకానందతో పాటు అతని స్నేహితులు నిర్భయ్, కేదార్కు పాజిటివ్ వచ్చిందన్నారు. వివేకానందకు యూరిన్ టెస్ట్ చేయించామని, కొకైన్ తీసుకున్నట్లు రిపోర్ట్ వచ్చిందని సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. రాడిసన్ హోటల్ జరిగిన డ్రగ్స్ పార్టీలో 10 మంది పాల్గొన్నట్లు గుర్తించామని, రాడిసన్ హోటల్లో గతంలో కూడా ఇలాంటి డ్రగ్స్ పార్టీలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. సయ్యద్ అబ్బాస్ అనే వ్యక్తి డ్రగ్స్ సప్లై చేస్తున్నట్లు గుర్తించామని, వివేకానంద, నిర్భయ్, కేదార్ పై 121 బీ, 27 ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశామని, డ్రగ్స్ ద్వారా సంపాదించిన ఆస్తులను కూడా మేము అటాచ్ చేస్తున్నట్లు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు.డ్రగ్స్ సరఫరాదారులు, వినియోగదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అందులో ఎంతటి వారి ప్రమేయం ఉన్న ఉపేక్షించబోమని సీపీ అవినాష్ మహంతి హెచ్చరించారు.

## శ్రీ స్ అకాడమీలో ఘనంగా విద్యార్థుల ఫేర్వెల్ వేడుకలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నారాయణగూడ లోని శ్రీస్ అకాడమీలో ఫేర్వెల్ వేడుకలు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. అకాడమీ ఫౌండర్ మరియు డైరెక్టర్ తుమ్మపాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా నారాయణ కాలేజ్ ప్రిన్సిపల్ స్వర్ణలత, కెమిస్ట్రీ లెక్చరర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అందజేశారు. విద్యార్థులకు ఇంటర్మీడియట్ ప్రధానమైనదని అన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకుని ఇంటర్లో అడుగుపెడుతున్న విద్యార్థులు ,శ్రద్ధగా చదివితే మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. బీటెక్, మెడిసిన్ ,ఈసెట్ వంటి విభాగాలలో రాణించాలి అంటే ఇంటర్మీడియట్ ప్రధానమైనదని వివరించారు. చదువుతున్న సమయంలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా చేరుకునేందుకు శ్రద్ధగా మసులుకోవాలని చెప్పారు. జీవితాంతం తమకు చదువులు నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... తన అకాడమీలో ఎల్కేజీ నుంచి బీటెక్ వరకు క్లాసులు నిర్వహిస్తున్నానని తెలిపారు. 2009లో స్థాపించిన తమ అకాడమీ ఎన్నో మెట్లు ఎక్కుతూ ఈరోజు ఒక బ్రాండ్ ను క్రియేట్ చేసుకున్నదని గర్వంగా తెలిపారు. తమ అకాడమీలో చదివిన విద్యార్థులు ప్రస్తుతం ఎంతో ఉన్నత స్థాయిలలో ఉన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మసులుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడం అసాధ్యమేమీ కాదని తెలిపారు. ఈ సందర్భంగా తమ అకాడమీలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు 8 ,9 తరగతి విద్యార్థుల చేతులు మీదుగా మెమొంటోలను అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు కార్యక్రమాన్ని హోరెత్తించాయి. చివరగా అకాడమీ వారు ఏర్పాటు చేసిన డిన్నర్ తో విద్యార్థులు ఒకరినొకరు వీడ్కోలు చెబుతూ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు కాసూరి భాయ్, భవాని, రాధా, శేఖర్ ,మాణిక్య, ఉదయ్ కిరణ్ ,సాయి, శ్రీనివాస్, తేజస్విని ,అఖిల, అంకిత, అశ్విని, తుమ్మపాల భాగ్యశ్రీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, పెద్దలు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధునీకరణకు రహేజా గ్రూప్ తోడ్పాటు

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : రహేజా గ్రూప్ సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ. 42 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టిన శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో అదనపు కొత్త భవనాన్ని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి సోమవారం ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ గారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆధునీకరించి పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనిచేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి కృషి చేస్తున్నారని వారి సహకారంతో సిఎస్ఆర్ ఫండ్స్ కింద మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకొని ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కలిపించాలని,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నాం అని ,దానిలో భాగంగా ఈ రోజు అన్ని హంగుల తో ,సకల సౌకర్యాలతో నిర్మించిన కొత్త భవనం ఈ రోజు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని, వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నాం అని, అతి తక్కువ సమయంలో భవనం నిర్మించి నేడు ప్రజలకు అందుబాటులో కి తీసుకురావడం చాలా అభినందనియం అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.. అందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ వర్క్స్, శానిటరీ ఆరెంజ్మెంట్స్, త్రాగు నీరు, ఎలక్ట్రిసిటీ మొదలగు మౌలిక సదుపాయాలఏర్పాటు చేస్తామని,ప్రజలకు అన్ని రకాల వసతులు కలిపిస్తామని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్ ,విరేశం గౌడ్,రాజేశ్వరమ్మ, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ రాంబాబు, సీనియర్ నాయకులు ,జనార్ధన్ రెడ్డి, పద్మారావు, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, రాంచందర్, శ్రీనివాస్ యాదవ్, కేఎన్ రాములు, గోపాల్ యాదవ్, రమేష్, బసవయ్య, కోదండరాం, వెంకట్ రెడ్డి, సత్తర్, నయీమ్, రహీం, అహ్మద్, పున్నారావు, నరసింహ, జమ్మయ్య, మహేష్ చారీ, విజయానంద్, వహీద్, వెంకటేశ్వర్లు, మహేందర్ సింగ్, సుమన్, సత్యనారాయణ సింగ్, విజయ్ కుమార్, నటరాజ్, సురేష్, కుటుంబ రావు, రాజు, దస్తగిర్, శ్రీనివాస్, ఉపేందర్, పెంటయ్య, విజయ్, మహిళా నాయకురాళ్లు ముంతాజ్ బేగం, భాగ్యలక్ష్మి, జయ, సుజాత, శశికళ, దివ్య, నిరూప, సబియా, గౌసియా, కుమారి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్బీ స్టేడియంలో ఘనంగా ముగిసిన సేవాలాల్ మహారాజ్ క్రికెట్ పోటీలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు.
- విజేతలకు బహుమతి అందజేసిన మాజీ ఎమ్మెల్సీ సభావత్ రాములు నాయక్.



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎల్బీ స్టేడియంలో సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గత మూడు రోజులుగా జరుగుతున్న సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ 2024 పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. మాజీ ఎమ్మెల్సీ, టి ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, టిపిసిసి ఉపాధ్యక్షులు సభావత్ రాములు నాయక్ అధ్యక్షతన జరిగిన ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ ఉమ్మడి రాష్ట్ర పిసిసి అధ్యక్షులు వి హనుమంతరావు పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఇబ్రహీంపట్నం కే ఎస్ ఎం మ్, శంషాబాద్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ పోటీలలో ఇబ్రహీంపట్నం విజేతగా నిలిచి లక్ష యాభై వేల రూపాయల ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ పోటీలలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా దినేష్ రాథోడ్, బెస్ట్ బ్యాట్స్మన్ గా లోకి నాథ్ నిలిచారు. రన్నర్ టీం కి రూ.50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ... గిరిజన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి జిల్లాలో 15 ఎకరాలలో ఆట స్థలాలు నిర్మించాలని తెలిపారు. క్రీడారంగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ క్రీడలను ప్రతి సంవత్సరం రాములు నాయక్ నిర్వహించాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో బంజారాలను గిరిజనులుగా గుర్తించి వారి భవిష్యత్తుకు అండగా నిలిచింది మాజీ ప్రధాని ఇందిరాగాంధీని గుర్తు చేశారు. ప్రజలతో కలిసి పాలన చేయాలి తప్ప ముళ్ళకంచెలతో ప్రజలకు దూరంగా ఉంటే ఎవరికైనా పరాజయం తప్పదని హెచ్చరించారు. గత ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అది నిరూపితమైందని, ప్రజలకు దూరంగా పాలిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని ఈ సందర్భంగా వెల్లడించారు. అనంతరం వివిధ రంగాలలో ప్రముఖులుగా నిలిచిన క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా నగదును అందజేశారు. పలువురికి మెడల్స్, మెమొంటోలు, షీల్డు ,అతిధుల చేతుల మీదుగా అందించారు. క్రీడ నిర్వాహకులు తమకు సహకరించిన తోటి మిత్రులను ఈ సందర్భంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ గౌడ్, భరత్ చంద్రారెడ్డి, కేతావత్ బాబు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, అయ్యప్ప, రాజేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఆనంద్ రెడ్డి జన్మదిన వేడుకలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఆనంద్ రెడ్డి సోమవారం తన పుట్టిన రోజు వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తో పాటు సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆనంద్ రెడ్డిని కోలన్ గోపాల్ రెడ్డి శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తలారి సాయి ముదిరాజ్, రిపోర్టర్ లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## శాతవాహననగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అద్యక్షులుగా మరో సారి నందిరాజు లక్ష్మినారాయణ



వనస్థలిపురం,మేజర్న్యూస్ః బిఎన్రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శాతవాహననగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేన్ అధ్యక్షులుగా మరో సారి నందిరాజు లక్ష్మి నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శాతవాహననగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు కాలనీకి కావాల్సిన మౌళిక సదుపాయాలు, వరద నీటి కాలువల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్కు అదనపు అంతస్తు నిర్మాణం, కాపరాయి చెరువు అభివృద్ధిపై చర్చించారు. చెరువు సుందరీకరణ విషయంలో స్థానిక కార్పోరేటర్, ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్రెడ్డిలను కలిసి వినతి పత్రాలు అందజేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే రెండు సంవత్సరాలకు గాను జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత రెండు దశాబ్దాలుగా కాలనీ అధ్యక్షులుగా ఉంటు కాలనీలో మౌళిక సదుపాయాల కల్పనకు కాలనీ కమిటి సభ్యుల సమన్వయంతో ముందుకు సాగిన నందిరాజు లక్ష్మినారాయణ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాలనీ నూతన అధ్యక్షులుగా నందిరాజు లక్ష్మినారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షుడుగా చెరుకు వెంకటేష్, కార్యదర్శిగా ఎస్. నాగేశ్వర్రావు, కోశాధికారిగా వి. చిరంజీవులు, ఉపాధ్యక్షులుగా టి.డి శర్మ, పి.వి.కె శాస్త్రి, సంయుక్త కార్యదర్శులుగా గుడి భరత్, ఎస్.కె రసూల్ సాహెబ్, సంఘటన కార్యదర్శిగా పోచిరాజు సుబ్రహ్మణ్యం, కార్యవర్గ సభ్యులుగా పి. గురునాధరావు, జె. మురళీకృష్ణ, జ్ఞానసుందర్, వాణిరెడ్డి, శోభారాణి, కృష్ణమోహన్, వి. ప్రకాష్రావు, ఎం. రామకిషన్రావులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్నందుకు కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని, కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించే విధంగా ముందుకు సాగుతామని తెలిపారు.

## జిమ్ ప్రారంభం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గం లోని ముషీరాబాద్ డివిజన్ వైఎస్ఆర్ పార్క్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఎస్ ఆర్ డి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిమ్ము పరికరాలు మరియు జిమ్మును ప్రారంభించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, ఎస్ ఆర్ డి ఆర్గనైజేషన్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, శిల్పారెడ్డి స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి ఆకుల అరుణ్ కుమార్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, గొల్ల నాగులు యాదవ్, శివ ముదిరాజ్, జిల్లా బిక్షపతి , దీన్ దయాల్ రెడ్డి, మురళి, సత్యనారాయణ బాబు, టిల్లు, సురేష్, శోభ, మేరీ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



రాజ్యసభ సభ్యుడిగా నియమితులైన అనిల్ కుమార్ యాదవ్ ను అభినందించిన షేక్పేట డివిజన్ అధ్యక్షులు డి సత్యనారాయణ. జుబ్లీహిల్స్/ మేజర్ న్యూస్

## డివిజన్ అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తా : సబిహా గౌసుద్దీన్



అల్లావూర్,మేజర్ న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం అల్లావూర్ డివిజన్ పరిధిలోని సబ్దర్ నగర్ డి బ్లాక్ లో ఈరోజు కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ గారు 53 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు గారి సహాయ సహకారాలతో అల్లావూర్ డివిజన్లోని అన్ని బస్తీలలో అధునాతన మౌలిక వసతులతో కూడుకున్న అభివృద్ధి చేసుకోగలుగుతున్నాం అని, అల్లావూర్ డివిజన్ అభివృద్ధి కొరకై ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి పనిని వ్యక్తిగతంగా తీసుకుని అహర్నిశలు శ్రమిస్తానని అలాగే పనుల్లో నాణ్యత పరిమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని కార్పొరేటర్ గారు కాంట్రాక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, షఫీ, బాబా, జమీల్, మొయిజ్, తదితరులు పాల్గొన్నారు.

## జిఆర్టి హెూటల్స్ రిసార్ట్స్ వారి గ్రాండ్ బై జిఆర్టి హెూటల్స్ ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్; భారత దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో కూడి విలాసవంతమైన ప్రఖ్యాతి గాంచిన హాస్పిటాలటీ గ్రూపు జి ఆర్ టి హోటల్స్ రిసార్ట్స్ వారి గ్రాండ్ విజయవాడ బై జి ఆర్ టి హోటల్స్ ను నేడు మన విజయవాడలోని యం జి రోడ్ కు దగ్గరగా సిటీ కేంద్రంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జుబ్లీహిల్స్ లో విడుదల చేసిన ప్రకటన లో పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభించబడిన ఈ హోటల్ ఆంధ్ర ప్రదేశ్ లో జి ఆర్ టి హోటల్స్ వారి రెండవ హోటల్. అలానే గ్రాండ్ బై జి ఆర్ టి హోటల్స్ బ్రాండ్ క్రింద విజయవాడలో ప్రారంభించబడిన హోటల్ ఈ శ్రేణిలో మూడవది. ఇది వరకే చెన్నయి, కాకినాడ లో గ్రాండ్ బై జి ఆర్ టి హోటల్ లు నడుస్తున్నాయి. అంతే గాకుండా గ్రాండ్ విజయవాడ బై జి ఆర్ టి హోటల్ అనేది జి ఆర్ టి హోటల్స్ రిసార్ట్స్ వారికి సంబంధించిన 20 హోటల్ కూడా. ఈ సందర్భంగా విక్రమ్ కోట, సీ ఈ ఓ, జి ఆర్ టి హోటల్స్ రిసార్ట్స్ వారు మాట్లాడుతూ ఎంతో డైనమిక్ ల్యాండ్ స్కేప్ తో కూడిన ఆంధ్ర ప్రదేశ్ లో రెండవ హోటల్ ను ప్రారంభించడం తనకు ఎంతో సంతోషం కలిగిస్తోందన్నారు. సరికొత్త అందాలను, తీర్చిదిద్దిన నిండుతనం తో పాటూ సమకాలీన సౌకర్యాలతో కూడి బిజినెస్ మరియు విశ్రాంతి ఆశించే అతిథుల అవసరాలు తీర్చేలా తయారు చేయబడిన ఉన్నత శ్రేణికి చెందిన పూర్తి స్థాయి సేవలు అందించే హోటల్ అని వివరించారు. మైమరిపించే ఆతిధ్యంతో, విజయవాడకే పరిమితమైన ప్రత్యేక సాంస్కృతి, సాంప్రదాయాలతో నిండిన సరికొత్త అనుభవాన్ని తమ వద్దకు వచ్చే గెస్ట్ లకు అందించడానికి హోటల్ సిద్ధంగా ఉందన్నారు. నేడు ప్రారంభించిన ఈ హోటల్ ద్వారా బిజినెస్ క్లాస్ వసతి సదుపాయాలతో పాటూ విశ్రాంతి, వినోదం అందించే హోటల్స్ మరియు అంతర్జాతీయ హోటల్స్ నడపడంలో మా యొక్క నిబద్ధతను మరో మారు తెలియజేస్తోందని తెలిపారు.నగర కేంద్రంలో ఏర్పాటు చేయబడిన



ఈ హోటల్, విజయవాడ లో ఉన్న ప్రసిద్ధ పుణ్య క్షేత్రాలు, ప్రాచీన చారిత్రాత్మక స్థలాలు, బిజినెస్ హబ్స్ మరియు వినోదాన్ని అందించే స్థలాలకు దగ్గరగా ఈ ప్రాంతానికి వచ్చే అతిథులకు సంపూర్ణమైన అనుభూతిని మిగులుస్తుంది. దుర్గా మల్లేశ్వర స్వామి గుడి, ఉండవల్లి గుహలు, కొండపల్లి కోట, ధ్యాన బుద్ధ, కొల్లేరు పక్షి సంరక్షణ కేంద్రం లాంటి పలు పర్యాటక స్థలాలకు హోటల్ దగ్గరగా ఉంటుంది. గ్రాండ్ విజయవాడ బై జి ఆర్ టి లో 104 విలాసవంతంగా తీర్చిదిద్దబడిన రూములలో బిజినెస్ క్లాస్ గదులు, గ్రాండ్ క్లబ్ గదులు, గ్రాండ్ క్లబ్ సిటీ వ్యూ గదులు, గ్రాండ్ క్లబ్ రివర్ వ్యూ గదులతో పాటూ అత్యంత విలాసవంతమైన డీలక్స్ సూట్ లను కలిగిఉంది. అవసరమైన అన్ని వసతులతో కూడిన ఈ గదులు సౌకర్యవంతమైన డిజైన్ తో కూడి సాటిలేని సౌకర్యాలను అందించేలా రూపొందించబడ్డాయి. అత్యాధునిక సదుపాయాలను కలిగి అతిథుల ప్రణాళికలకు అనుగుణంగా ఉండేలా ఏర్పాటు చేయబడ్డాయి.

## ఇందిర గృహకల్పలో శివలింగం విగ్రాహావిష్కరణ ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్



కాప్రా, మేజర్ న్యూస్...చర్లపల్లి డివిజన్ ఇందిరగృహకల్ప కాలనీలోని శ్రీశ్రీశ్రీవిశాలాక్షి సహిత విశ్వనాధస్వామి దేవాలయంలో శివలింగం, నంది విగ్రాహ ప్రతిష్టకార్యక్రమం సోమవారం వేదపండితులు, పూజారుల సమక్షంలో అంగరంగవైభవంగా జరిగింది. ఈకార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ విగ్రాహప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రతినిదులు కార్పొరేటర్ను ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలు వేదవండితులు ఆశీర్వాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్రెడ్డి, కాలనీ అధ్యక్షుడు ముత్యాలు, నాయకులు నాగిళ్ల బాల్రెడ్డి, బత్తుల శ్రీకాంత్యాదవ్, అలీబాయి, నజీర్, గోపాల్యాదవ్, నత్తమ్మ వెంకటరెడ్డి, శ్యామ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్నగర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా పసుపులేటి వీరభాస్కర్రావు



జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా పసుపులేటి వీరభాస్కర్ రావు ఎన్నికయ్యారు. ఆదివారం సాయంత్రం బాలాజీనగర్లోని మోహన్రావు కాలనీలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సంఘం సమావేశంలో నూతన అధ్యక్షుడిగా పసుపులేటి వీరభాస్కర్రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం గౌరవ అధ్యక్షులుగా కె సత్యనారయణ, ఉపాధ్యక్షులుగా టి కనకయ్య, జె నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా ఆవుచర్ల నాగభూషణం, కోశాధికారిగా పోరెడ్డి వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గవర సూర్యనారయణ, జాయింట్ సెక్రటరీగా మహేంద్రబాబులను ఎన్నుకున్నారు. సంఘం సభ్యులు నూతన కార్యవర్గ సభ్యులకు శాలువ కప్పి సన్మానించారు.



కాప్రా, మేజర్ న్యూస్.. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి , కమీషనర్ రోనాల్డ్ రాస్ ల ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ పరిధిలో హాని కలిగించే చెత్త పాయింట్లను తొలగించడంలో మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ నుండి ప్రధాన పాత్ర పోషించి ప్రశంస పత్రాలు అందుకున్న జవాన్ యాదగిరి ఎస్ఎఫ్ఏ గోవర్ధన్ రెడ్డిలను కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి.లు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జవాన్ యాదగిరి, ఎస్ఎఫ్ఏ గోవర్ధన్ రెడ్డి ల కు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి , కమీషనర్ రోనాల్డ్ రాస్ ల కు ధన్యవాదాలు తెలియజేసారు. తమ పనిని గుర్తించి గౌరవించారని హర్షం వ్యక్తం చేస్తు, జీహెచ్ఎంసీ అధికారులకు పారిశుధ్య కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

# వేద జ్ఞానంలో మిళితమైన సంపూర్ణ విద్యతో.. యువతను తీర్చిదిద్దే విద్యారణ్యం వేదపాఠశాల

## ప్రాచీన సంస్కృతిని అభిమానించే సమగ్ర నిపుణుల రూపకల్పన







హైదరాబాద్,మేజర్ న్యూస్ : వేద జ్ఞానంతో నిండిన సంపూర్ణ విద్యను అందించేదిగా ఉన్న విద్యారణ్యం వేద పాఠశాల రాబోయే 5-6 సంవత్సరాలలో ప్రాచీన సంస్కృతినిఅభిమానించే 500 మంది సుసంపన్నమైన నిపుణులను రూపొందించాలనే లక్ష్యంతో ఉంది. మాడుగుల శశిభూషణ సోమయాజి నేతృత్వంలో ఉన్నతా శయం,ఉన్నత లక్ష్యంతో నడిచే విద్యారణ్యం 6వ వార్షి కోత్సవాన్ని రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం చిప్పలపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాలకు చెందిన నిపుణులను సత్కరించారు. మృదంగం,వేణువు వంటి వాయిద్యా లతో కూడిన సంగీత ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులచే దండ, కలరి పయట్టు మొదలైన వాటి ప్రదర్శనల ద్వారాశారీరక నైపుణ్యం అంశాలను కూడా ప్రదర్శించారు. ఇద్దరు విద్యార్థులతో 2015లో స్థాపించబడిన విద్యారణ్యం శ్రీ విద్యారణ్య స్వామి బోధన నుండి ప్రేరణ పొందింది. రాబోయే 5-6 సంవత్సరాలలో వేదపాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 500 మంది కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. 12-14 సంవత్సరాల పాటు సాగే పూర్తిస్థాయి రెసిడెన్షియల్ అభ్యసన కార్యక్రమం ఎటువంటి ఖర్చు లేకుండా అందించబడుతుంది.వేదం నేర్చుకోవడం ధర్మం యొక్క సారాంశం అని విద్యారణ్యంలో మేము నమ్ముతున్నాం. అందుకే ద్రవ్యపరమైన లాభాన్ని ఆశించడం లేదు.ఘనా పాఠి మేధో పరాక్రమం ఏ వృత్తికైనా గణనీయంగా దోహదపడుతుందని, మా లక్ష్యం సమగ్ర ఉన్నతికి వీలైన వాతా వరణాన్ని సృ ష్టించడం, వేద జ్ఞానం, ఆధునిక విద్య, జాతీయ విలువలను మిళితం చేయడం, మా విద్యార్థులు మేధోపరంగా అభివృద్ధి చెందేలా సమాజానికి అర్థవంతంగా దోహదపడేలా చూసుకోవడం. విప్రో,క్యాప్జెమినీ, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి ప్రముఖ కార్పొరేట్లకు చెందిన నిపుణులు సోమయాజి ఉన్నతాశయం కోసం తమ సమయాన్ని నిబద్ధతను అందజేస్తున్నారు. విద్యారణ్యం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ తో అధికారిక విద్యను ఏకీకృతం చేసింది. విద్యార్థులు ఘనాపాటిగా గ్రాడ్యుయేట్ అయ్యే సమయానికి 10,12వ తరగతిని పూర్తి చేసేందుకు వీలు కల్పిస్తుంది. చదువుతో పాటు శాస్త్రీయ సంగీతం, క్రీడలు, అథ్లెటిక్స్, ఆటలు, మార్షల్ ఆర్ట్స్ అవసరమైన జీవిత నైపుణ్యాలతో సహా వివిధ కార్యకలాపాలలో నిమగ్నమై,సంపూర్ణ వృద్ధిని సాధించేందుకు ఇక్కడ విద్యార్థులను ప్రోత్సహిస్తారు. శాంత బయోటెక్ వ్యవస్థాపకులు కె. వరప్రసాద్ రెడ్డి,అఖిల భారతీయ ధర్మ జాగరణ సహ ప్రముఖ్ ఆలె శ్యామ్ కుమార్, దక్కన్ ల్యాండ్ వ్యవస్థాపకులు, పర్యావరణవేత్త, విద్యావేత్త డా.వేదకుమార్ మణికొండ, ఋగ్వేద ఘనాపాఠి.నరేంద్ర కప్రే, విరించి హాస్పిటల్స్ చైర్పర్సన్, భరతనాట్యం నర్తకి కె. మాధవి లత, సిగ్నిటీ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి వి సుబ్రహ్మణ్యంతో పాటు వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖుల సమక్షంలో 6వ వార్షికోత్సవం జరిగింది. సత్కారంపొందిన వారు: జి. వల్లీశ్వర్, సీనియర్ జర్నలిస్ట్, యశస్విని జె, ఆంత్రప్రెన్యూయర్ ,సామాజిక కార్యకర్త, యమునా కిషోర్ యాడ్ ఫిల్మ్ మేకర్, మాధవి. పి పారిశ్రామికవేత్త, ఫిల్మ్ డైరెక్టర్ ,నిర్మాత,ఎం శ్రీకాంత్ శర్మ, హిందూ ధర్మ చక్రం వ్యవస్థాపకుడు, సునీతారెడ్డి, డిసిపి, తెలంగాణ పోలీస్, ఐశ్వర్య ,ఎన్ఎం ఇండియన్ నేవీ వెటరన్, సౌమిత్రి ఆర్, వ్యవస్థాపకుడు విశ్వక్సేన గోశాల, వనపర్తి, పీవీ రవి కుమార్, లాయర్, యోగేశ్వర శర్మ మ్యూజిక్ కంపోజర్, వి శ్రీకాంత్ ప్రొఫెసర్, ఐఐటీ మద్రాస్ బీపీ పడాల చైర్మన్, రూట్స్ కొలీజియం, రచయిత, రచయిత, వ్యాపారవేత్త లు ఉన్నారు.

# చేనేత సంత..మగువ పులకింత

## - సత్యసాయిలో జాతీయ చేనేత.. - పట్టు ఉత్పత్తుల ప్రదర్శన ప్రారంభించిన వర్ధమాన నటి రూపా చౌదరి



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్:క్రాఫ్ట్స్ అండ్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ – గుజరాత్ నేతృత్వంలో శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్య సాయి నిగమాగమంలో ఏర్పాటైన జాతీయ చేనేత.. పట్టు ఉత్పత్తుల వస్త్ర ప్రదర్శన వర్ధమాన నటి రూపా చౌదరి సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో సిల్క్ హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందనీ, నేటికి వాటిపై వన్నె తగ్గలేదన్నారు. దేశంలో ని పలు నగరాల చేనేత కారులు ఒకే వేదికలో హ్యాండ్ లూమ్ వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచడం అభినందనీయమని ఆమె అన్నారు. నిర్వాహకులు జయేష్ మాట్లాడుతూ మార్చి 3వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 నగరాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 50 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులొ ఉంచారని వివరించారు.

# యస్టీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా కుమార్ పవార్



అల్లాపూర్, మేజర్ న్యూస్ : యస్ టి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా, జూబ్లీహిల్స్ నియోజకవర్గం, బోరబండ బ్రాహ్మణవాడి బస్తీకి చెందిన వాంకడోత్ కుమార్ పవార్ నియమితులయ్యారు. ఈ ప్రకటనను బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి , గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ ప్రకటించారు. ఈ సందర్భంగా వాంకడోత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యపై పోరాటం చేస్తానని అలాగే భారతీయ జనతా పార్టీని ప్రతి తండాలకు మరియు ఆదివాసీ గూడలకు తీసుకువెళ్తానని అలాగే పార్టీ బలోపితనికి కృషి చేస్తానని, రానున్న లోకసభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని అదేవిధంగా మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ గారే అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు అలాగే తన పై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన కిషన్ రెడ్డి గారికి అలాగే కళ్యాణ్ నాయక్ గారికి అలాగే రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞత తెలియజేశారు.

# నూతన మంచినీట్టి పైప్ లైన్ ఏర్పాటుతో తాగునీటి లోప్రెషర్ సమస్యకు చెక్

## - కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో పోచమ్మ గడ్డ, మారుతి నగర్ కాలనీ నందు నూతన మంచినీటి పైప్ లైన్ పనులువాటర్ వర్క్ అధికారులతో కలిసి పర్యవేక్షించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎన్నో సంవత్సరాలుగా మంచినీటి పైప్ లైన్స్ లేక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్థానిక బిజెపి చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి చొరవతో నూతన నీటి పైప్ లైన్స్ పనులు పలుసార్లు అధికారులతో చర్చించి నూతన వాటర్ పైప్ లైన్స్ మంజూరు చేయాలని ఆదేశాలు జారీచేశారు. దానిలో భాగంగా గత వారం రోజుల క్రితం వెంటనే నూతన వాటర్ పైప్ లైన్స్ మంజూరు చేయాలని కోరారు. దానిలో భాగంగా నేడు పోచమ్మ గడ్డ, మారుతి నగర్ కాలనీ నందు నూతన మంచినీటి పైప్ లైన్స్ మంజూరు చేయడం జరిగింది. వంగ మధుసూదన్ రెడ్డి చొరవ తీసుకుని చేయడం వల్లనే నూతన పైప్ లైన్స్ మంజూరు కావడం జరిగింది అని కాలనీ వాసులు అసోసియేషన్ సభ్యులు ఆనంద వ్యక్తం చేశారు. కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు పూర్తి చేస్తాం అని అన్నారు. అలాగే నాణ్యతా పరిమానాలతో పనులను పూర్తి చేయాలని సంబంధిత కంట్రాక్టర్ కు ఆదేశించారు.అలాగే మంచినీట్టి పైప్ లైన్ వేసిన వెంటనే రోడ్డు నిర్మాణం కూడా చేపట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జలమండలి మేనేజర్ రమ్య భారతి,మిహ్నజ్, మారుతి నగర్ కాలనీ అధ్యక్షులు ఎం.రమేష్,నవీన్ కుమార్,రఘునందన్ రెడ్డి,నరసింహ చారి,సుధాకర్,రామచందర్, రవికుమార్,శ్రీనివాస్,లడ్డు,కిమ్మి మరియు తదితరులు పాల్గొన్నారు.

# సబర్మతి నగర బస్తి సమస్యల పరిష్కారానికి కృషి



ముషీరాబాద్ మేజర్ న్యూస్:గాంధినగర్ డివిజన్ లోని సబర్మతి నగర బస్తి లో ఏర్పడ్డ సేవరేజీ సమస్యపై బస్తి వాసులు చేసిన ఫిర్యాదుతో స్పందించిన గాంధినగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఎ. పావని వినయ్ కుమార్ ఆదేశాలతో అధికారులు సమస్య పరిష్కారానికై చర్యలు చేపట్టారు.అధికారులు డివిజన్ వ్యాప్తంగా వున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి వహించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ఆదేశించారు. వారి సూచనల మేరకు బిజెవైఎం నగర పూర్వ అధ్యక్షులు వినయ్ కుమార్ వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణ మోహన్ సిబ్బంది. వెంట వుండి సబర్మతి నగర బస్తి సేవరెజీ సమస్యను పరిష్కరించే పనులు జరిపించారు.వారితో పాటు బిజెపి నేతలు రహమత్ ఆలి,కుమార్,స్థానికులు నర్సింగ్ రావు,యాదగిరి, చందు, సలీమ్,జగన్ గౌడ్ వున్నారు.

# అశ్విని ఆంజనేయులుకు విశిష్ట సేవా రత్న పురస్కారం

## - సామాజిక సేవలకు పురస్కారం

## - హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి. చంద్రయ్య

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవివిధ సామాజిక రంగాలతో పాటు అనాథలకు విశేష సేవలు అందిస్తున్న కర్పూరి ఠాగూర్ సామాజిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అశ్విని ఆంజనేయులుకు ప్రతిష్టాత్మకమైన విశిష్ట ప్రతిభ సేవా రత్న పురస్కారం వరించింది. ఆదివారం ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ సామాజిక సేవా సంస్థ 19వ వార్షికోత్సవం సందర్భంగా నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్ కళా మందిరంలో జరిగిన 2024 అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి. చంద్రయ్య చేతుల మీదుగా అశ్విని ఆంజనేయులు అవార్డు స్వీకరించారు. అనంతరం అశ్విని ఆంజనేయులు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి విశిష్ట ప్రతిభా సేవా రత్న పురస్కారం అవార్డును అందజేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఈఅవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. భవిష్యత్తులో జంట నగరాలలో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృత పరిచి నిర్వహిస్తానని స్పష్టం చేశారు. ఆల్ ది బెస్ట్ అకాడమీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఈ.ఎస్. సూర్యనారాయణ మాస్టర్ మాట్లాడుతూ అశ్విని ఆంజనేయులు గత 13 సంవత్సరాల నుంచి అనేక



సామాజిక సేవా కార్యక్రమాలు, అనాథలకు అన్నదానం, పండ్లు పంపిణీ, ఉచిత హేర్ కటింగ్ వివిధ సేవా రంగాలలో అహర్నిశలు కృషి చే స్తున్నారని అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు డిల్లీ హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి పి.యస్ నారాయణ, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ పెంటపాటి కృష్ణాదిశేషు, కూచిపూడి నాట్య గురువు ఎస్.పి భారతి, ప్రముఖ సంఖ్యా శాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ, మందడి కృష్ణారెడ్డి, అమృతమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు అశ్విని ఆంజనేయులు సేవలను కొనియాడుతూ అభినందించారు.

# సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ బోర్డ్ 99 కోట్ల వరకు నిధుల సమీకరణకు ఆమోదం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: బ్రాండెడ్ మరియు అన్-బ్రాండెడ్ బాస్మతి మరియు నాన్ బాస్మతీ బియ్యం తయారీ, ట్రేడింగ్, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ వ్యాపారంలో అగ్రగామిగా ఉన్న సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్, రూ. రూ.ల వరకు నిధుల సమీకరణకు బోర్డు ఆమోదం తెలిపినట్లు ప్రకటించింది. 98.94 కోట్లు జారీ చేయడం ద్వారా 10,20,00,000 వరకు పూర్తిగా కన్వర్టబుల్ వారెంట్లు సమాన సంఖ్యలో ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్లుగా మార్చబడతాయి. 1/- ప్రతి, ప్రాధాన్యత ప్రాతిపదికన, ప్రమోటర్ కాని గ్రూప్ వ్యక్తులకు చెందిన వ్యక్తులకు ఇష్యూ ధర రూ. 9.70 వారెంట్‌కి, వాటాదారులు మరియు ఇతర నియంత్రణ అధికారుల ఆమోదానికి లోబడి, వర్తించవచ్చు.కంపెనీ దీర్ఘకాలిక వ్యాపార వృాఎద్ధి ప్రణాళికల పరంగా దీర్ఘకాలిక ఆర్థిక వనరులను పెంపొందించడం మరియు కంపెనీ యొక్క దీర్ఘకాలిక ఆర్థిక వనరులను పెంపొందించడం నిధుల సమీకరణ యొక్క లక్ష్యం అని కంపెనీ పేర్కొంది. వాల్‌నట్‌లు, రాజ్మా, యాపిల్, బ్లాక్ మోరెల్స్ (గుచ్చి), కాలా జీరా మరియు ఇతర ప్రామాణికమైన హిమాలయన్ డిలైట్‌లను నేరుగా కొనుగోలు చేయడానికి మరో 2 ఎస్.ఎఫ్.ఎల్ చౌపల్స్ (ప్రొక్యూర్‌మెంట్ ఫెసిలిటేషన్ సెంటర్) ఏర్పాటు చేయడం ద్వారా తమ ప్రొక్యూర్‌మెంట్ ఛానెల్‌ని మరింత పటిష్టం చేస్తున్నట్లు గతంలో కంపెనీ ప్రకటించింది. కుల్గాం మరియు దోడాలోని రైతులు.ఈ కొత్త ప్రదేశాలతో, ఇప్పుడు సర్వేశ్వర్ ఫుడ్ జమ్మూ మరియు కాశ్మీర్ ప్రాంతంలోని వివిధ ప్రదేశాలలో 12 ఎస్.ఎఫ్.ఎల్ చౌపల్స్‌ను నిర్వహిస్తోంది, జమ్మూలో 7 మరియు కాశ్మీర్‌లో 5.సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ అనేది ఐ .ఎస్.వో 22000:2018 మరియు (యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) సర్టిఫైడ్ కంపెనీ. తన ఉత్పత్తులకు ఆర్గానిక్ సర్టిఫికేషన్‌లతో పాటు (ఆహార భద్రత కోసం అతిపెద్ద ప్రపంచ ప్రమాణం), కోషెర్, కూడా కలిగి ఉంది.కంపెనీ దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో బ్రాండెడ్ మరియు అన్-బ్రాండెడ్ బాస్మతి మరియు బాస్మతీయేతర బియ్యం తయారీ, వ్యాపారం, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ వ్యాపారంలో నిమగ్నమై ఉంది. మా కార్యకలాపాలు జమ్మూ మరియు కాశ్మీర్ రాష్ట్రంలోని జమ్మూ ప్రాంతం వెలుపల ఉన్నాయి. 130 సంవత్సరాలకు పైగా ఆరోగ్యకరమైన మరియు రుచికరమైన బియ్యాన్ని అందించడంలో స్థిరమైన మరియు పర్యావరణ హితం గా వారసత్వాన్ని కలిగి ఉంది మరియు గత కొన్ని దశాబ్దాలలో మరియు ఆర్గానిక్ ఉత్పత్తుల యొక్క ఇతర ప్రీమియం వర్గాలకు దాని వారసత్వాన్ని విస్తరించింది.

# నవ్య'ఆర్కేఆర్' సంస్మరణ సభ..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :రిటైర్డ్ జస్టిస్ చంద్రమోహన్ మాట్లాడుతూ సంధ్యపై ఉన్న ఉపా కేసులను ప్రభుత్వం వెంటనే వెనుక్కు తీసుకోవాలని కోరారు.సీపీఐ నేత నారాయణ మాట్లాడుతూ పీఓడబ్ల్యూ సంధ్యపై ఉన్నకేసులను ఎత్తివేయాలని సూచించారు. బీజేపీ ప్రభుత్వంమోసపూరిత విధానలతో రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. సము ద్రంలోకి వెళ్లి పూజలుచేయడంపై ఆయన ఈ విధంగా స్పందించారు. కమ్యూ నిస్టులే మోడీ విధానాలకు ప్రత్యా మ్నాయశక్తి అని అన్నారు. ఆర్కే ఆర్‌కు ఘననివాళులు అర్పించారు. నవ్యప్రచురణల అధినేత ఆర్కేఆర్ -ఆరికట్ల రామ కృష్ణారెడ్డి(పీఓడబ్యూ సంధ్యభర్త ) సంస్మరణ సభ బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కళ్యాణమండపంలో జరిగింది.ఈ సందర్భంగా 'మేం ప్రేమించే చంమామ మా ఆర్‌కేఆర్'-సంస్మరణ పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఆర్కేఆర్‌తో తమకు ఉన్నభావోద్వేగాలను అనుబంధాన్ని ప్రజాసంఘాలు,వామపక్ష సంఘాల నేతలు ప్రకటించారు. .ప్రొ.హరగోపాల్,ప్రొ.కోదండరాం,రిటైర్ట్ జస్టిస్ చంద్రకుమార్, ప్రజాగాయని విమలక్క,ఎడిటర్ కే.శ్రీనివాస్, వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్., భండారు విజయ,సీపీఐ నేత పశ్యపద్మ, రుద్రశంకర్, గాయకుడు యశ్‌పాల్,కొండవీటిసత్యవతి, మురహరి, జీవన్‌కుమార్, సరళ,పద్మ, సరళ, అనురాధ, పింకు,దీపు, హర్షిత,సజయ, పద్మరవి,కే.గోవర్ధన్, అరణ్యకృష్ణ, సాదినేని వెంకటేశ్వరరావు, శాంతిప్రబోద,తెలంగాణ ఉద్యమకారుడు నర్సన్న, నాగవర్ధన్‌రాయల తదిరులు పాల్గొన్నారు.ఒక స్నేహితుడిగా, జీవన సహచరుడిగా, తండ్రిగా,సోదరుడిగావిప్లవ నాయకుడిగా, వామపక్ష కార్మిక ఉద్యమ కారుడిగా,పురోగామి కవిగా,సాహితకారులతో నిత్యం కలిసిమెలిసి ప్రింటింగ్ ప్రెస్ యజమానిగా నాలుగన్నర దశాబ్దాలుగా సామాజిక జీవితంలో ఆర్కేఆర్ జీవించారు. ఎంతో మందికి ఎన్నోమానవీయ జ్ఞాపకాలను ఆర్కేఆర్ నింపారు. ఆర్కేఆర్‌తో తమ అనుబంధాన్ని ప్రజాసంఘాల నేతలు, వామపక్షనేతలు,సహచరులు వివరించారు.

# ఏటీఏఈఈ ఆధ్వర్యంలో చెస్ టోర్నమెంట్





హైదరాబాద్ ,మేజర్ న్యూస్ : ఏటీఏఈఈ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు శనివారం హైదరాబాద్ ఖైరతబాద్ లో ఉన్న ఇంజనీర్‌ఆర్.విద్యాసాగర్ భవన్ లో జరిగింది.ఈ టోర్నమెంట్ లో వివిధ జిల్లాల నుంచి అన్ని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లలో ఉన్న అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పురుషుల్లో( ఇంజనీర్స్) విజేతలు :మొదటి బహుమతి : ప్రదీప్ రెడ్డి (మెదక్)రెండవ బహుమతి : మక్యూసుధ్( నల్లగొండ) మూడవ బహుమతి : వరుణ్ ( జీఎచ్‌ఎంసి),మహిళా (ఇంజనీర్స్) విభాగంలో విజేతలు: మొదటి బహుమతి :వనిత (యాదాద్రి,భువనగిరి)రెండవ బహుమతి : పల్లవి( సిడిఓ,హైదరాబాద్)మూడవ బహుమతి:గాయత్రి (మహబూబ్ నగర్) , ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా ఇంజనీర్ బండి శ్రీనివాస్ ,ఏటీఏఈఈ ప్రెసిడెంట్, ఇంజనీర్ ఎల్.నాగరాజు జనరల్ సెక్రెటరీ విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు.

# వనస్థలిలో వనిపల్లి నివాసానికి త్రిపుర గవర్నర్ నల్లు

- పాత మిత్రులను కలిసిన ఇంద్రసేవారెడ్డి
- గవర్నర్‌ను శాలువాతో సత్కరించిన వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃత్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి సోమవారం వనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని బిజెపి సీనియర్ నాయకులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి నివాసానికి వచ్చారు. గతంలో మలక్‌పేట నియోజకవర్గం శాసనసభ్యులుగా పని చేసిన ఇంద్రసేనారెడ్డి అప్పట్లో తనతో కలిసి నడిచిన బిజెపి నాయకులు, ప్రస్తుత నేషనల్ హార్టికల్చర్ బోర్డు డైరెక్టర్ వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు బిజెపి కార్యకర్తలను కలువాలనే సంకల్పంతో గవర్నర్ హోదాలో మొదటి సారిగా వనస్థలికి వచ్చి ఎన్జీఓస్‌కాలనీలోని వనిపల్లి నివాసంలో పాత మిత్రులను కలిశారు. ఈ సందర్భంగా వారందరిని పేరు పేరున పలుకరిస్తు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటికి వచ్చిన గవర్నర్‌కు తేనీటి విందు ఇచ్చిన వనిపల్లి శాలువాతో సత్కరించారు. ఎంత ఎదిగినా ఒదిగే ఉండే నాయకుడు మా ఇంద్రన్న అని అలాంటి నాయకుడు గవర్నర్ హోదాలో తన ఇంటికి రావడం పాత మిత్రులను కలిసి యోగ క్షేమాలు తెలుసుకోవడం సంతోషం దాయకంగా ఉందని ఈ సందర్బంగా వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని విద్యార్థులకు చెక్కుల అందజేత



హైదరాబాద్, మేజర్ న్యూస్ : బీజేపీ నాయకుడు, చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను యాలాల్ మండలం తాండూరు ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాలాల్‌లోని శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులకు జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ తరవున రూ.2500 చెక్కులను అందజేశారు. ఈ వేడుకలలో యాలాల్ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, యాలాల్ మాజీ సర్పంచ్ సులోచన శ్రీనివాస్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి సాహు శ్రీలత, ప్రధాన కార్యదర్శి కృాఎష్ణ బద్రేశ్వర్, సాయిరెడ్డి, అశోక్ రెడ్డి, గొల్లపల్లి అంజిరెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ భారత్ స్టేషన్ పధకం ప్రారంభించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ : రైల్వే వేగవంతమైన అధునికరణకు రైల్వే స్టేషన్ రూపాంతరం, రోడ్డు మరియు రైలు వినియోగదారులకు భద్రతను పెంపొందించడం కోసం అధిక సంఖ్యలో రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు,రోడ్ అండర్ బ్రిడ్జిల నిర్మాణం ప్రధాన సాక్షిగా నిలుస్తున్నాయి.సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారతీయ రైల్వేల పరిధిలో దాదావు 554 అమృాఎత్ స్టేషన్ ల అభివృాఎద్ధి పనులను శంకుస్థాపన మరియు దాదావు1500 రోడ్ ఓవర్ బ్రిడ్జీలు రోడ్ అండర్ బ్రిడ్జిల జాతికి అంకితం ప్రారంభం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన రైల్వే స్టేషన్ లో ఒకటైన యాఖుత్ వుర స్టేషన్ పెరుగుతున్న రైలు వినియోగదారుల అవసరాలను తీర్చే ఉద్దేశంతో అమృాఎత్ స్టేషన్ పథకం కింద ఎంపిక చేయబడింది. గడిచిన ఎన్నో ఏళ్లగా స్టేషన్ ప్రయాణికుల రద్దీలో మరియు రైల్వే రాకపోకల నిర్వహణలో గణనీయమైన వృాఎద్ధిని సాధించింది.యాఖుత్ వుర ప్రజల సౌకర్యార్థం దాదావు 8.53 కోట్ల వ్యయంతో అమృాఎత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద అభివృాఎద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధమైంది. ఈ రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారంతోపాటు ప్రయాణ ప్రాంగణం, ట్రాఫిక్ వసతులు, వెయిటింగ్ గదులు, ప్రయాణికులకు అనుగుణంగా ఉండే సమాచార సూచికలు వృాఎద్ధి చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో యాఖుత్ వుర నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే వీరేందర్ బాబు యాదవ్,ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి,కురుమగుడం మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్,భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి పాల్గొనడం జరిగింది

# పార్టీ నాయకులు ప్రజలకు అండగా నిలవాలి

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ :పార్టీ నాయకులు ప్రజలకు అండగా నిలవాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృాఎషి చేస్తూ వారి మన్ననలు పొందాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఆనంద్ రెడ్డి తన వుట్టినరోజు సందర్భంగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌ను డిప్యూటీ మేయర్ కార్యాలయంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఆనంద్ రెడ్డి వుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, నాయకులు తల్లారి సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సీనియర్ నాయకులు శ్రీ కోలన్ గోపాల్ రెడ్డి గారిని వారి కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారితో కలిసి తన పుట్టిన రోజు సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఆనంద్ రెడ్డి.ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి,సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ,బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తలారి సాయి ముదిరాజ్,రిపోర్టర్ లాలయ్య,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పారా ట్రాక్ సైక్లింగ్‌లో భారత్‌కు నాలుగు స్వర్ణాలు - 16కు చేరిన పతకాల సంఖ్య




హైదరాబాద్,మేజర్ న్యూస్ : న్యూఢిల్లీలోని ఐజీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న 43వ సీనియర్, 30వ జూనియర్ ఏషియన్ ట్రాక్, 12వ పారా ట్రాక్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగో రోజు నాలుగు బంగారు పతకాలు, ఒక రజతం, కాంస్య పతకాలు సాధించారు. ఈరోజు విజేతలు అర్షద్ షేక్ (సీ2 కేటగిరీ) 2 బంగారు పతకాలు, మూడు కిలోమీటర్ల పర్స్యూట్‌లో ఒకటి, ఓన్మియమ్‌లో ఒకటి గెలుపొందారు. జ్యోతి గదేరియా (సీ2 కేటగిరీ) రెండు బంగారు పతకాలు, మూడు కిలోమీటర్ల పర్స్యూట్‌లో ఒకటి, ఓన్మియంలో ఒకటి, ఆర్యవర్ధన్ మూడు కిలోమీటర్ల పర్స్యూట్‌లో ఒక రజతం, ఓన్మియంలో పవన్ కుమార్ కాంస్య పతకం సాధించారు. ఈరోజు సాధించిన పతకాలతో ఇప్పటివరకు భారత్ సాధించిన పతకాలు 16కు చేరాయి. ఇందులో ఎనిమిది స్వర్ణాలు, ఆరు రజతాలు, రెండు కాంస్య పతకాలు ఉన్నాయి. ఇప్పటి వరకు పతకాలు సాధించిన వారి వివరాలు..

అర్షద్ షేక్ (సీ2 వర్గం): 4 బంగారు, 1 రజత పతకంజ్యోతి గదేరియా (సీ2 వర్గం): 4 బంగారు పతకాలు

ఆర్యవర్ధన్ (సీ2 కేటగిరీ): 2 రజత పతకాలుజలాలుద్దీన్ (సీ2 వర్గం): 2 రజత పతకాలుబసవరాజ్ (సీ5 కేటగిరీ): 1 రజత పతకంపవన్ కుమార్ (సీ3 కేటగిరీ): 2 కాంస్య పతకాలు జీఎంఎంసీవో, క్వాల్కామ్, నిర్మాణ్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్, ఎన్ఎండీసీ, ముద్రా ట్రస్ట్, ఎస్పీ గ్లోబల్, యూఎస్టీ గ్లోబల్ సపోర్ట్‌తో పారా-అథ్లెట్లు తమ కలలను సాకారం చేసుకున్నారు. సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆదిత్య మెహతా ఫౌండేషన్ కలిసి ఈ అసాధారణ విజయానికి కృషి చేశాయని టీమ్ ఇండియా చీఫ్ కోచ్, ఏఎంఎఫ్ ఫౌండర్ ఆదిత్య మెహతా చెప్పారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఏఎంఎఫ్) గురించి

పారా స్పోర్ట్స్ ప్రపంచంలో భారత్‌ను సూపర్‌పవర్‌గా మార్చడమే మా లక్ష్యం. ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఏఎంఎఫ్) అనేది ఒక ఛారిటబుల్ ట్రస్ట్. ఇది వైకల్యం ఉన్న వ్యక్తులకు క్రీడా వృత్తిని కొనసాగించేందుకు సహాయం చేస్తుంది. వారికి స్వీయ పోషణను అందిస్తుంది. 2013లో ప్రారంభమైన ఈ ఫౌండేషన్ తక్కువ కాలంలోనే అంచెలంచెలుగా ఎదిగింది. హైదరాబాద్‌లో ఉన్న ఈ ఫౌండేషన్ దేశంలోని ప్రతి మూలకు విస్తరించింది. భారతదేశానికి పతకాలు తెచ్చిన పారా ఛాంపియన్‌లను రూపొందించడంలో దోహదపడింది.

# సరికొత్త ప్రత్యేక మెనూతో ..తెలంగాణ సంప్రదాయ రుచులను ఆస్వాదించండి

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశం లోని అతిపెద్ద టాయ్-ట్రైన్-నేపథ్య రెస్టారెంట్ ప్లాట్ఫామ్ 65,తెలంగాణ లోని అన్ని రెస్టారెంట్ల లో కొత్త తెలంగాణ స్పెషల్ మెనూను ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమం రాష్ట్ర వంటల వారసత్వాన్ని సంరక్షించడం, ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతేగాకుండా తెలంగాణ అంతటా ఆహారప్రియులను ఆహ్లాదపరిచే ప్రామాణికమైన రుచులను అందిస్తుంది. సరికొత్త తెలంగాణ ప్రత్యేక మెనూ సంప్రదాయ, ఆధునిక వంటకాల అనుభవాల సమ్మేళనాన్ని కస్టమర్లకు అందించడానికి ప్లాట్ఫామ్ 65 నిబద్ధతను నొక్కి చెబుతుంది. మెనులో తెలంగాణ సంప్రదాయాలు, వారసత్వం .సమ్మేళనం నుండి ప్రేరణ పొందిన వివిధ రకాల వంటకాలు ఉన్నాయి. తెలంగాణ వంటకాల చరిత్ర యొక్క గొప్ప కళాత్మకతను ఆహారప్రియులు ఆస్వాదించగలరని నిర్ధారిస్తుంది. తెలంగాణ కోడివేపుడు,అక్కు కూర మటన్,ముర్గ్ ధనియా షోర్బా,గ్రన్ చికెన్ వంటి వంటకాలు మెనూ లోని కొన్ని ముఖ్యమైన వంటకాలు. ఫిబ్రవరి 12న ప్రారంభ మైన ఈ ప్రత్యేక మెనూ 2024 మార్చి నెల చివరి వరకు వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది. ప్లాట్ ఫామ్ 65లో కార్పొరేట్ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ బండారు ప్రత్యక్ష నాయకత్వంలో జాగ్రత్తగా అమలు చేయబడుతుంది.

ఈ సందర్భంగా ప్లాట్ఫాం 65 మేనేజింగ్ డైరెక్టర్, వ్యవస్థాపకుడు సద్గుణ్ పాథా మాట్లాడుతూ, తెలంగాణ యొక్క గొప్ప, వైవిధ్యమైన వంటకాలను మా విలువైన కస్టమర్లకు ప్రదర్శించడానికి మాకు ఇది ఒక అద్భుతమైన అవ కాశం. అచ్చమైన తెలంగాణ రుచిని, సారాన్ని ఆనందించడం నిజమైన విశేషం. చాలా మంది మన చిన్ననాటి నుండి ఆహారాన్ని వెచ్చనిభావాలు ,మంచి జ్ఞాపకాలతో అనుబంధిస్తారు. తెలంగాణ రుచులు దాని చరిత్ర,సంస్కృతి, స్థానిక పదార్థాల లో లోతుగా పాతుకు పోయాయి. ఆహారం మన కుటుంబాలతో మనల్ని కలుపుతుంది, ఈ ఆహార పదార్థాలు మనందరికీ వాటికవేగా ప్రత్యేకమైన, వ్యక్తిగత విలువను కలిగి ఉంటాయి. ఈ తెలంగాణ ప్రత్యేక మెనూ మా వినియోగదారులకు తాజా, ఉత్తేజకరమైన భోజన అనుభవాన్ని అందిస్తుందని మేం నమ్ముతున్నాం అని అన్నారు.




ప్లాట్ఫామ్ 65 వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ గోపిశెట్టి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణా మెను నుండి ప్రతి బైట్ తో మా కస్టమర్లు సమయం మరియు సంప్రదాయం ద్వారా ప్రయాణించేలా చూడడమే మా లక్ష్యం.తెలంగాణ వంటకాల సారాన్ని సంగ్రహించడానికి, దాని శక్తివంతమైన రంగులు, బోల్డ్ రుచులు,సంక్లిష్టమైన టెక్చర్స్ ను స్వీకరించడానికి మేం ప్రతి వంటకాన్ని జాగ్రత్తగా రూపొందించాం.మా కస్టమర్లు కేవలం ఆహారాన్ని రుచి చూడడమే కాకుండా తెలంగాణ ఆతిథ్యం, ఇక్కడి గర్వకారణాలను అనుభూతి చెందాలని మేం కోరుకుంటున్నాం అని అన్నారు.ప్లాట్ఫామ్ 65 రెస్టారెంట్ భారతదేశంలోని అతిపెద్ద టాయ్ ట్రైన్-నేపథ్య రెస్టారెంట్. ఇది రెస్టారెంట్ గుండా నడిచే సంతోషకరమైన బొమ్మ రైలుతో ప్రత్యేకమైన భోజన అనుభవాన్ని అందిస్తుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,కర్ణాటకలలో 11 శాఖలతో, ప్లాట్ఫామ్ 65 తన పోషకులకు చిరస్మరణీయమైన క్షణాలను సృష్టించడానికి కట్టుబడి ఉంది. మంచి ఆహారాన్ని ఉల్లాస భరితమైన వాతావరణంతో మిళితం చేస్తుంది.

# స్త్రీ శక్తి అత్యంత శక్తివంతమైనది

## - అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డి



హైదరాబాద్,మేజర్ న్యూస్ : స్త్రీ శక్తి అన్ని శక్తులలో అత్యంత శక్తివంతమైనదని, ఈ శక్తి ఇంటిని, సమాజాన్ని, రాష్ట్రాన్ని, దేశాన్ని, ప్రపంచాన్ని మార్చగలదని అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి తెలిపారు. రాజేంద్ర నగర్‌లోని సన్ సిటీలోని కేకే కన్వెన్షన్‌లో సోమవారం మహిళా శక్తి సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ఆమె మాట్లాడుతూ మహిళలు నాయకత్వం వహించే చోట ఫలితాలు స్థిరంగా, సానుకూలంగా ఉంటాయన్నారు. ఇవి మానవాళికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని చెప్పారు. ఇంట్లో మహిళలు ఉల్లాసంగా ఉంటే, ఆ ఉత్సాహం కుటుంబం అంతా ఉంటుందన్నారు. ఆ శ్రేయస్సు, వివేకం భౌతిక సంపదను మించిన సంపద అవుతుందన్నారు.

గత ఏడాది భారతదేశం జీ20 సమావేశాలకు ఆతిథ్యం ఇచ్చిందన్నారు. జీ20 అతి ముఖ్యమైన అంశం జీ20 ఎంపవర్ అని, ఇది మహిళలపై దృష్టి సారించిందని తెలిపారు. జీ20 దేశాలలో మహిళా సాధికారత సమూహాలు ఉన్నాయని చెప్పారు. మహిళా శ్రామిక శక్తిని మెరుగుపరచడం దీని ప్రధాన లక్ష్యమన్నారు. జీ20 సాధికారతకు చైర్‌గా ఉన్నానన్నారు. మొదటి సమావేశంలో మహిళలు ఇంటి వద్ద లేదా కార్యాలయంలో దాదాపు 24/7 ఎక్కువ భాగం పనిలో ఉంటారన్న వాస్తవాన్ని చెప్పానన్నారు. కష్టపడి పనిచేసే మహిళలను ఆదుకోవడం సమాజం బాధ్యత అన్నారు. ప్రస్తుతం మహిళలు కార్యాలయంలో కేవలం 23 శాతం మంది మాత్రమే ఉన్నారని చెప్పారు. 5 శాతం కంటే తక్కువ మహిళా సీఈవోలు ఉన్నారన్నారు. పురుషులు, మహిళలు చేసే ఒకే పనికి కూడా స్త్రీకి తక్కువ వేతనం లభిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివక్షతను అధిగమించడానికి మహిళలకు సమాన అవకాశాలు, సరసమైన పని వాతావరణం కోసం మద్దతు, ప్రోత్సాహం అవసరమని తెలిపారు.

# గరికపాటికి ప్రవచన పరమ హంస బిరుదు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:తమ ప్రవచనాలతో సమాజ శ్రేయస్సు కోసం డా. గరికపాటి నర సింహారావు చేస్తున్న కృషి అత్యంత ప్రశంసనీయం అని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగ మంలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి, ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో సుప్రసిద్ధ ప్రవచన కర్త డా. గరికాపాటి నరసింహారావు విశేషమైన స్వపరివర్తనతో విస్వపరివర్తన అనే అంశంపై ప్రవచనం చేశారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి గరికపాటి దంపతులను ఘనంగా సత్కరించారు. ప్రవచన పరమహంస బిరుదు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తితో తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన గరికపాటి వారు క్రమంగా ఓ గొప్ప సాహితీ వేత్తగా అవధానిగా, ప్రవచన కర్తగా తమ వంతు సేవ చేస్తున్నారన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు, యువకులు కూడా వారి ప్రవచనాలను అనుసరించడం సమాజంలో గొప్ప మార్పు సూచిస్తుందన్నారు. వారికి అపురూపమైన ప్రవచన పరమ హంస బిరుదు ప్రధాన చేయడం ఆనందంగా ఉందన్నారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన బిసి కమీషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ నిక్కచ్చిగా, నిర్భయంగా తమ అభిప్రాయాలు వ్యక్తం చేయడం వారి విశేష వ్యక్తిత్వం అన్నారు. వారి సాగర ఘోష కావ్యం చదివి ఎంతో ప్రభావితం చెందానన్నారు. వారి ప్రవచన శైలి, ధారణ శక్తి అసాధారణం అన్నారు. యూ ట్యూబ్‌లో ఎక్కువగా కనిపించేవి గరికపాటివే అన్నారు. ప్రత్యేక అతిదిగా విచ్చేసిన బండారు సుబ్బారావు మాట్లాడుతూ గరికపాటి వారి అభిమానులు విదేశాల్లో కూడా వేల సంఖ్యలో ఉన్నారన్నారు. ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు గౌరిశెట్టి మునీంధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్యదర్శి ఎం. శ్రీనివాస్, కోశాధికారి కొత్త వెంకటేశ్వర్‌రావులు పాల్గొనగా ఆకృతి సుధాకర్ సభా సమన్వయం చేశారు.

# ఊహించని ప్రతికూలతల నుంచి రక్షణకే హెచ్‌ఎన్‌ఐల ప్రాధాన్యత

హైదరాబాద్, మేజర్ న్యూస్: హెచ్‌ఎన్‌ఐలు టర్మ్ ఇన్సూరెన్స్ కవర్ కొనుగోలు చేయడానికి ముందు తమకు, తమపై ఆధారపడిన వారికి ఊహించని ప్రతికూలతల నుంచి రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారని పాలసీబజార్.కామ్ హెడ్ టర్మ్ ఇన్సూరెన్స్ రిషబ్ గార్గ్ తెలిపారు. సంపద సంరక్షణ, వారసత్వ భద్రతకు అనుగుణంగా కవరేజ్ మార్గాలను అందించే జీవిత బీమా సంస్థలు పాలసీలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో టర్మ్ ఇన్సూరెన్స్ ఆకర్షణలలో చెప్పుకోదగ్గ అంశం ఏమిటంటే.. గణనీయమైన కవరేజీని అందించినప్పటికీ దాని స్థోమత ఐదు 5 కోట్ల వంటి ముఖ్యమైన కవరేజ్ కోసం నెలవారీ ప్రీమియంలు తరచూ మూడు వేల నుంచి మూడు వేల ఐదు వందల వరకు ఉంటుందన్నారు. ఇది హెచ్‌ఎన్‌ఐలకు బలమైన జీవిత కవరేజీని నిర్ధారించడానికి ఖర్చుతో కూడుకున్న మార్గమన్నారు. వాస్తవానికి ఎఫ్వై 23లో టర్మ్ ఇన్సూరెన్స్ వ్యాపారంలో 25 శాతం హెచ్‌ఎన్‌ఐఎస్ ద్వారా జరిగిందన్నారు. పాలసీబజార్ అధ్యయనం ప్రకారం.. హెచ్‌ఎన్‌ఐ కొనుగోలుదారులు అత్యంత ఇష్టపడే కవర్ మొత్తం 1.75 కోట్లు అన్నారు. దాదావు 50 శాతం కొనుగోలుదారులు ఈ కవరేజీని ఎంచుకున్నారని తెలిపారు. టెలి-మెడికల్ చెక్-అప్‌లను ప్రవేశపెట్టడం వల్ల ఎన్నారైలు గణనీయమైన కవరేజీతో టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేయడంలో మూడు రెట్లు పెరిగాయని చెప్పారు. భౌతిక తనిఖీలు సవాళ్లు ఎదుర్కొంటున్న దేశాల నుంచి ఈ పెరుగుదల ఏర్పడిందన్నారు. టెలి-మెడికల్ చెక్-అప్‌లు టర్న్‌రౌండ్ సమయాన్ని తగ్గించడమే కాకుండా మొత్తం కస్టమర్ అనుభవాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. వాస్తవానికి, పాలసీబజార్ అధ్యయనం ప్రకారం 75 శాతం మంది ఎన్‌ఆర్‌ఐ కస్టమర్లు హెచ్‌ఎన్‌ఐలు అన్నారు. 20 కోట్ల వరకు కవరేజ్ ఎంపికలను అందించడం ద్వారా, పరిశ్రమ హెచ్‌ఎన్‌ఐలకు సంబంధించిన గణనీయమైన ఆర్థిక కట్టుబాట్లు, ఆస్తులను పరిష్కరిస్తుందన్నారు. విస్తారమైన కవరేజీతో పాటు టర్మ్ ఇన్సూరెన్స్ హెచ్‌ఎన్‌ఐల మధ్య ప్రాధాన్యత ఎంపికగా మారిందన్నారు. తద్వారా వారి ఆర్థిక నష్టాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారం కల్పించిందని తెలిపారు. ఆర్థిక భద్రతపై పెరిగిన అవగాహన కారణంగా టర్మ్ ఇన్సూరెన్స్ మార్కెట్ హెచ్‌ఎన్‌ఐ ఆసక్తిని ఎదుర్కొంటోందని తెలిపారు. సమగ్ర కవరేజీ, పన్ను ప్రయోజనాలను కోరడం అనుకూలీకరించిన ప్లాన్‌లకు డిమాండ్‌ను పెంచుతుందన్నారు. మార్కెట్ అభివృద్ధి చెందుతున్న ల్యాండ్‌స్కేప్, పోటీతత్వ ఆఫర్‌లు సంపన్న వ్యక్తుల నిర్దిష్ట అవసరాలు, ప్రాధాన్యతలను తీర్చడం వల్ల అప్‌ట్రెండ్‌కు మరింత ఆజ్యం పోస్తున్నాయని తెలిపారు. టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేసేటప్పుడు థంబ్ నియమం బీమా చేయబడిన కుటుంబం ప్రస్తుత జీవనశైలిని కొనసాగించడానికి, భవిష్యత్తు కట్టుబాట్లను నెరవేర్చడానికి తగిన జీవిత రక్షణను పొందడమన్నారు. కొంతమంది హెచ్‌ఎన్‌ఐలు తమ ప్రస్తుత ఆస్తులను టర్మ్ ఇన్సూరెన్స్‌కు ప్రత్యామ్నాయంగా పరిగణించవచ్చన్నారు. ఇది లోపభూయిష్టంగా ఉందన్నారు.

# బహుజనులందరూ ఏకమైతేనే రాజ్యాధికారం



**- బీఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ జె. పూర్ణచంద్రరావు**

**- బీసీల ఐక్యమత్యానికి కృషి చేస్తున్నాం**

**-బీసీ సమాజ్ అధ్యక్షుడు సంఘం సూర్యరావు**

హైదరాబాద్, మేజర్ న్యూస్:బహుజనులందరూ ఐక్యమత్యంతో ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని ఏసీబీ రిటైర్డ్ డైరెక్టర్ జనరల్, బీఎస్పీ ఏపి రాష్ట్ర కోఆర్డినేటర్ జె. పూర్ణచంద్ర రావు పిలుపునిచ్చారు. బీసీ సమాజ్, మహాత్మా ఫూలే ఫౌండేషన్ ట్రస్ట్ సంయుక్తా ఆధ్వర్యంలో కుమ్మర (శాలివాహన) రాజకీయ నాయకుల ఆత్మీయ సమ్మేళనం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పూర్ణచంద్రరావు మాట్లాడుతూ దేశ జనాభాలో నూటికి 80 శాతం ఉన్నా వేర్వేరుగా ఉండడం వల్ల ఐక్యత సాదించలేకపోతున్నామని, దేశంలో రెండు, మూడు కులాలే ప్రజాస్వామ్యాన్ని తమ పట్టులో పెట్టుకున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల పాస్ వర్డ్, పిన్ నంబర్లు వారి చేతుల్లోనే ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల పేరిట వచ్చే వేలాది కోట్ల నిధులు దోచుకుతింటున్నారని. ఇక నుంచి తమ ఓటు బ్యాంకును తామే వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బాగుండాలంటే పరిపాలన బహుజనుల చేతుల్లోకి రావాలని, అప్పుడే రాజ్యాధికారం కల సాకారమవుతుందన్నారు. తాను చదువుకొని డీజీ స్థాయికి ఎదిగానంటే మహాత్మా జ్యోతి రావు ఫూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తియే కారణమన్నారు బహుజనులందరిని ఏకతాటిపైకి తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో తాను బీఎస్పీలో చేరానని, భవిష్యత్లో ఆ పార్టీ బహుజనుల అస్తిత్వాన్ని కాపాడుతుందన్నారు. అనంతరం పూర్ణచంద్రరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్యరావు, మహాత్మా ఫూలే ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శివశంకర్, జాతీయ బీసీ కళా మండలి అధ్యక్షులు ఎ. రామలింగం, శ్రీశైలం శాలివాహన నిత్యాన్నాదాన సత్రం అధ్యక్షులు బండారు బిక్షపతి తెలంగాణ ఉద్యమకారులు, టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పొదుపు చేయడం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని,పొదుపువల్ల భవిష్యత్తులో సంభవించే ఆర్థిక సమస్యలనుంచి తగిన ఉపశమనం పొందేందుకు ఎంతో దోహదం చేస్తుందని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టరు లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఫిబ్రవరి,26వ తేదినుంచి మార్చి,2వ తేదివరకు హైదరాబాద్ జిల్లాలో ఆర్థిక అక్షరాస్యత వారాన్ని పాటించి,పొదుపు అవశ్యకత గురించి తెలియజేసి,సైబర్ క్రైమ్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,ఎల్.డి.ఎం. జి.ఎం. సుబ్రమణ్యం,ఎ.ఎల్డీం. ప్రదీప్ సింగ్‌తోపాటు వివిధ బ్యాంకుల సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్త్‌కేర్ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను విస్తరించిన ప్రొవిడెన్స్

**-గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ ఆరోగ్య సంరక్షణలో ఏఐ ,డేటా ఆధారిత డిజిటల్ పరివర్తనను తీసుకువచ్చేందుకు ప్రత్యేక సామర్థ్యాలను అందిస్తుంది -2025 నాటికి వర్క్ ఫోర్స్ 3,500కి విస్తరిస్తుందని అంచనా**

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రత్యేక గ్లోబల్ హెల్త్కేర్ ఇంజనీరింగ్, ఆపరేషన్స్ ఇన్నోవేషన్ సెంటర్గా గుర్తింపు కలిగిన ప్రొవిడెన్స్ ఇండియా సోమవారం హైదరాబాద్లో తన నూతన కార్యాలయాన్ని ప్రారంభించింది. టెక్-ఎనేబుల్డ్ హెల్త్కేర్లో భవిష్యత్తుకు సిద్ధంగా, సామర్థ్యాల కోసం వృాఎద్ధి చెందుతున్న డిమాండ్కు మద్దతుగా భారతదేశంలో తన వర్కు ఫోర్స్ను రెట్టింపు చేసుకునేందుకు ప్రణాళికలు ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐటీ శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు, హైదరాబాద్లో యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్, ప్రొవిడెన్స్ అధ్యక్షుడు, సీఈఓ రాడ్ హాక్మన్, ప్రొవిడెన్స్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ బీజే మూర్; చీఫ్ గ్లోబల్ ఆఫీసర్ మురళీ కృాఎష్ణ,పరిశ్రమకు చెందిన ఇతర ప్రముఖుల సమక్షం లో నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ విస్తరణను స్వాగతిస్తూ తెలంగాణ ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ , తెలంగాణ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు ,పరిశ్రమలకు అనుకూలమైన విధానాలు అగ్రశ్రేణి ప్రతిభను పెంచేలాప్రొవిడెన్స్ వృాఎద్ధిని కొనసాగించడం హర్షణీయం అన్నారు. 2025 నాటికి కొత్తగా 2,000 మంది ఉద్యోగాలు లభిస్తాయని చెప్పడానికి చాల సంతోషం అన్నారు .రాష్ట్రంలో ఆవిష్కరణ, సాంకేతిక అభివృాఎద్ధిని సులభతరం చేసే పరిశ్రమలకుమద్దతు ఇవ్వడంపై మేము దృాఎష్టి సారించాము. ఈ విస్తరణ ఆరోగ్య సంరక్షణ, లైఫ్ సైన్సెస్ పరిశ్రమ అభివృాఎద్ధికి తెలంగాణను ప్రధాన రాష్ట్రంగా చేయాలనే మా లక్ష్యానికి దోహదపడుతుందని విశ్వసిస్తున్నామని తెలిపారు. ప్రొవిడెన్స్ అధ్యక్షుడు ,సీఈఓ రాడ్ హాక్మన్ మాట్లాడుతూ,ప్రొవిడెన్స్ కు రుణతో కూడిన ఆవిష్కరణ అనే ధ్యేయంతో పని చేస్తోంది .గత కొన్నేళ్లుగా,భారతదేశంలోని సిబ్బంది నర్సులు, వైద్యులతో పాటు సంరక్షణ అందించే వారందరికీ మద్దతు ఇచ్చేందుకు,రోగుల ఫలితాలను, అనుభవాలను మెరుగుపరచేందుకు, అందరికీ సేవ చేయాలనే లక్ష్యంలో సరసమైన, అందుబాటులో ఉండే సంరక్షణనుఅందించేందుకు ఆరోగ్య సంరక్షణ సాంకేతికతను స్వీకరించడంలో మాకు సహాయం చేయడంలో ఉత్ప్రేరక పాత్ర పోషించిందని తెలిపారు. వేగవంతమైన ఏఐ ఆవిష్కరణకు పునాది వేసిన తరువాత, ఇప్పుడు ఆరోగ్య సంరక్షణను అందించే, అనుభవజ్ఞులైన విధానాన్ని మార్చడంలో అధునాతన సాంకేతికత సామర్థ్యాన్ని చూడడానికి సంతోషిస్తున్నామన్నా రు.సేవలు అందించే మా సంరక్షకులు ప్రపంచ స్థాయి చికిత్స విధానాలకుకొలమానాలను నెలకొల్పేందుకు సైన్స్ను అభివృాఎద్ధి చేస్తున్నప్పటికీ, మా ఇంజనీర్లు సాంకేతికత సంరక్షణను మరింత మానవీయంగా,ఎలా తయారు చేయవచ్చో సాధించి చూపిస్తున్నారని




వివరించారు.ప్రొవిడెన్స్ ఇండియా, ఛీఫ్ గ్లోబల్ ఆఫీసర్ అండ్ కంట్రీ హెడ్, మురళీ క్రిష్ణ మాట్లాడుతూ, మా కొత్త కార్యాలయ సదుపాయాలు ఆరోగ్య-టెక్ ఆవిష్కరణకు కేంద్రంగా మా ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. ఎంగేజ్మెంట్, సహ-సృాఎష్టిని ప్రోత్సహించే బహుళ-తరాల వర్క్ఫోర్స్, ఇన్క్లూసివ్ వర్క్ఫ్లోస్లు మా వద్ద ఉన్నాయి. డిజిటల్ పరివర్తనను వేగవంతం చేసేందుకు, భవిష్యత్తు అవసరాలను దృాఎష్టిలో ఉంచుకుని, ఏఐ-ఆధారిత ఉత్పత్తులు, సేవలతో విలువను అన్లాక్ చేసేందుకు మేము యూఎస్ ఆరోగ్య వ్యవస్థలతో భాగస్వామ్యం చేస్తున్నాట్లు తెలిపారు . గ్లోబల్ సామర్థ్యాలను పెంపొందించుకోవడం, విస్తరించడం ద్వారా ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలను పునర్నిర్మించడంలో సహాయం చేయడం, ఆరోగ్య సంరక్షణ సాంకేతికతను ఒకచోట చేర్చి సంరక్షణకు సంబంధించిన భవిష్యత్తును నిర్మించడంలోమేము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వివరించారు. క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, క్లినికల్ అప్లికేషన్లు డిజిటల్ సొల్యూషన్స్, డేటా అడ్వాన్స్డ్ అనలిటిక్స్, ప్రోడక్ట్ డెవలప్మెంట్, ప్రాసెస్ ఆటోమేషన్, డిజిటల్ ఆపరేషన్స్, ఎంటర్ప్రైజ్ సర్వీసెస్ జెన్ ఏఐ వంటి సరికొత్త సాంకేతికతలతో సహా కీలకమైన ఫంక్షన్లకు కొత్త ఆఫీస్ ఫెసిలిటీ కేంద్రంగా పనిచేస్తుంది. దేశంలో విభిన్న నైపుణ్యాలు, గొప్ప టాలెంట్ పూల్స్లోకి ప్రవేశించడం ద్వారా, ఇండియా హబ్ ఈ రంగాల లో నైపుణ్యాల కోసం సిబ్బందిని చురుకుగా నియమించుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొవిడెన్స్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అండ్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, బీ. జె. మూర్ పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్ ఎస్.పి.ఆర్. మల్లేష్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః"సూర్య "దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను జహీరాబాద్ డివిజన్ ఆర్డీవో కార్యాలయంలో డి.ఏ.ఓ.గా విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ ఎస్.పి.ఆర్.మల్లేష్‌కుమార్, కోహీర్ మండల తహసిల్దార్ బాలశంకర్‌లుకల్సి లాంఛనంగా క్యాలండర్‌ను ఆవిష్కరించారు.

## పోచమ్మ దేవాలయంలో నృత్య అర్చన కార్యక్రమంలో పాల్గొన్న త్రిదండి శ్రీనివాసా జియ్యర్ స్వామి



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః చం చల్ గూడలో మన సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీపోచమ్మ దేవాలయంలో నిర్వహించిన నృత్య అర్చన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా త్రిదండి శ్రీనివాస జియ్యర్ ప్రతధర్ స్వామి,స్వామి కమలేష్ మహరాజ్,రిథేష్ జాగిర్దార్,బింగి నరేంద్రర్ గౌడ్, నరేష్ కొత్తదాస్,నరేష్‌కుమార్,బింగి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ రిపోర్టర్ రాజేష్ కుటుంబానికి చెక్కును అందజేసిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనమస్తే తెలంగాణ రిపోర్టర్ రాజేష్ ఆకాల మరణం చెందిన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను సోమవారం టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన సయ్యద్ మజీదుల్లా హుస్సేనీ తనవంతు బాధ్యతగా రూ.21వేల చెక్కును కీర్తిశేషులు రాజేష్ భార్యకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ రిపోర్టర్ రాజేష్ ఏకైక కుమారుడు,కుమార్తెల చదువులకు కావల్సిన బాధ్యతలను తాను తీసుకుంటానని, రాజేష్ భార్యకు అతి త్వరలో ఉద్యోగం కల్పించడంలో తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం నాయకులు పర్వతాలు,జిల్లా సభ్యులు కె.ఆర్. రాజ్‌కుమార్,కె.శ్రీనివాస్,వైదిక్, బి.శంకర్‌తోపాటు ముస్తఫా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్మరణ



నవ్య ఆర్ కే ఆర్ సంస్మరణలో పాల్గొన్న అతిథులు.:.ముషీరాబాద్ మేజర్ న్యూస్

# జిహెచ్ఎంసిని సందర్శించిన కేరళ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్ల బృందం






హైదరాబాద్ మేజర్ న్యూస్( సిటీ ప్రతినిధి) :హైదరాబాద్ నగరాన్ని గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా రూపొందించడానికి ప్రత్యేక దృ్యష్టి సారించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. కేరళ రాష్ట్రం మున్సిపల్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్ లు మొత్తం 58 మంది బృ ఎందం జిహెచ్ఎంసి లో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం చేయడానికి సోమవారం హైదరాబాద్ కు వచ్చారు. ఈ సందర్భంగా వారు జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గారిని, కమిషనర్ రోనాల్డ్ రోస్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. జిహెచ్ఎంసి లో అమలు చేస్తున్న ఆయా కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... హైదరాబాద్ నగర అభివృ్యద్ధికి పారిశుద్ధ్య నిర్వహణతో పాటు పచ్చదనాన్ని పెంచడం, టౌన్ ప్లానింగ్, క్లీన్ అండ్ గ్రీన్ సిటీ గా రూపొందించే దిశగా చర్యలు చేపట్టామని, అందులో సత్ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ జి హెచ్ ఏం సి అమలు చేసిన వినూత్న పథకాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు నగర అభివృ్యద్ధికి చేపట్టిన ఆయా కార్యక్రమాలను కమిషనర్ వివరించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ నిర్వహణ, ఇంటింటికి చెత్త సేకరణ, సి అండ్ డి వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ లు, వేస్ట్ రీసైక్లింగ్ మెటీరియల్, తదితర అంశాల పై వివరించారు.

జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ.... ప్రతిరోజు స్వచ్ఛ ఆటోల ద్వారా నగరంలో ఇంటింటి నుండి చెత్త సేకరణ చేయడం జరుగుతుందని, ప్రతి రోజు 7500 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి జవహర్ నగర్ డంప్ యార్డు తరలించడం జరుగుతుందని, దాంతో వర్మి కంపోస్టు తయారీ అవుతుందన్నారు. ప్యారా నగర్ లో మరొక డంపు యార్డు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. భవన నిర్మాణ వ్యర్థాలు (సి అండ్ డి) రెండు ప్లాంట్లను ఏర్పాటు చేశామని, మరో రెండు ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు ఆ రెండు ప్లాంట్ లు త్వరలో రీసైక్లింగ్ ప్రారంభం అవుతాయని, అయినప్పటికీ సి అండ్ డి సేకరణ చేస్తున్నట్లు వివరించారు. నగర వ్యాప్తంగా ఏర్పడిన సి అండ్ డి సేకరణ కు చేపట్టిన యస్ సి టి పి ల వలన సి అండ్ డి సేకరణతో ప్రజల నుండి మంచి స్పందన వచ్చినట్లు తెలిపారు. ఇటీవల ఏర్పాటు చేసిన యస్ సి టి పి లు ఇప్పటి వరకు సుమారు 70 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలను సేకరణ చేసినట్లు కమిషనర్ వివరించారు. నగరంలో సుమారు 5 వేల స్వచ్ఛ ఆటో వాహనాలు ప్రాథమిక దశలో అనగా ఇంటింటి నుండి చెత్తను సేకరించి దగ్గరలోని యస్ సి టి పి లో వేసి అక్కడ నుండి డంపింగ్ యార్డు కు తరలిస్తున్నామని, డంపింగ్ యార్డు కు తరలించే ప్రతి వాహనానికి జి పి ఎస్ మ్యాపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. నగర అభివృ్యద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం తో ఫ్లైఓవర్ లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు, సోషల్ సెక్యూరిటీ పథకాలు అమలు చేసినట్లు వివరించారు. జిహెచ్ఎంసిలో 6 జోన్లు, 30 సర్కిల్లు ,150 వార్డులు ఉన్నాయని, ముఖ్యంగా జిహెచ్ఎంసి ఆదాయ వనరులను బిల్డింగ్ పర్మిషన్ లు, ఇంటి పన్ను, ప్రకటన లు, ట్రేడ్ లైసెన్స్ ల ద్వారా ఆదాయం వస్తున్నదని, వర్షాలు, వరదలతో ప్రజలు ఇబ్బంది పడకుండా చేపట్టిన నాలా అభివృ్యద్ధి పనుల ద్వారా వరద ముంపు చర్యలపై వివరించారు. ఎస్ ఎన్ డి పి పథకం అమలు చేస్తూ నిధులు కూడా జిహెచ్ఎంసి సమకూర్చుకొని వరద ముంపు లేకుండా చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు. జిహెచ్ఎంసిలో ఎస్ ఎన్ డి పి ప్రాజెక్టు ను మొదటి విడత లో వెయ్యి కోట్లతో ఏర్పాటు చేశామని, రెండో విడత 6 జోన్లకు సంబంధించి ఎస్ ఎన్ డి పి ప్రాజెక్ట్ కు రూ.2141 కోట్లతో ప్రతిపాదించినట్లు తెలిపారు. దేశంలో ఏ మున్సిపాలిటీలో లేని విధంగా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు, వర్షాకాలంలో సంభవించే వరద సమయంలో,అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు నగరంలో ఈదురు గాలులకు చెట్లు విరిగినప్పుడు, భవనాలు కూలిపోయినప్పుడు, ఇతర ప్రమాదాల సమయంలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సేవలు అందిస్తున్నదని , రాష్ట్రంలో ఇతర పట్టణాలకు శిక్షణ కల్పించడం, అక్కడికు వెళ్లి బృ్యఎందాలు సేవలు అందిస్తుందని పేర్కొన్నారు.

బడ్జెట్లో 10 శాతం నిధులు గ్రీన్ బడ్జెట్ గా కేటాయిస్తామని, అట్టి నిధులను పార్కుల నిర్వహణ, పచ్చదనానికి వినియోగిస్తామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. గత సంవత్సరంలో హైదరాబాద్ కు వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డు గెలుపొందినట్లు మేయర్ తెలిపారు. అర్బన్ బయో డైవర్సిటీ, పార్కుల అభివృ్యద్ధి, ట్రీ పార్క్ లు, కాలనీ పార్కుల ఏర్పాటు తదితరాలను వివరించారు. హైదరాబాద్ నగరానికి శానిటేషన్ లో జాతీయస్థాయిలో అందుకున్న అవార్డుల గురించి తెలిపారు. స్టాండింగ్ కమిటీ, కౌన్సిల్ సమావేశాల నిర్వహణ, తదితర విషయాలపై కేరళ బృ్యఎందం అడిగిన ప్రశ్నలకు మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్ రోస్ వారికి వివరించారు.

అనంతరం కేరళ బృ్యఎందం జిహెచ్ఎంసి లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కేరళ రాష్ట్రంలో జనాభా, ఆర్థిక వృ్యద్ధి, అక్షరాస్యత తో తమ మున్సిపాలిటీలలో చేపట్టే బెస్ట్ ప్రాక్టీసెస్ కార్యక్రమాలను వారు వివరించారు. ఈ సందర్భంగా వారు మేయర్ ను, కమిషనర్, అధికారులను, కౌన్సిల్ సభ్యులను తమ రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించాలని ఆహ్వానించారు.

హైదరాబాద్ నగరంలో చేపట్టిన వివిధ అభివృ్యద్ధి

కార్యక్రమాలు, ఆదాయ వనరులు,బాగున్నాయని, అదేవిధంగా చూడదగ్గ నగరాలలో హైదరాబాద్ నగరం ఒకటని హైదరాబాద్ సందర్శన తమకు ఆనందాన్ని ఇచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్ర మున్సిపల్ మేయర్లు, చైర్మన్ లు, జిహెచ్ఎంసి వివిధ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రథోత్సవం జాతర వేడుకలో ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి, శ్రీ వేణుగోపాల స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం చాలా పురాతనమైనదన్నారు. సుమారు 160 సంవత్సరాల క్రితం నిర్మించబడినదని అన్నారు. శ్రీ వేణుగోపాలస్వామి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలని, వారికి అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఠాకూర్ రాజేందర్ సింగ్, ఠాకూర్ విజయేందర్ సింగ్, నార్ల కంటి శ్యామ్, గార శ్రీనివాస్, కన్నా, ఊరడి మల్లికార్జున్, ముద్దాపురం సాయి, స్థానాచార్యులు తిరుమల వెంకటాచార్యులు, ప్రధాన అర్చకులు తిరుమల మధుసూదనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ గొల్ల కేతమ్మ బలిజమేడలమ్మ ఆశీస్సులతో ప్రజలు చల్లగా ఉండాలి : పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ





దుండిగల్ మేజర్ న్యూస్ : శ్రీశ్రీశ్రీ గొల్ల కేతమ్మ బలిజమేడలమ్మ ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి దుందిగల్ లో శ్రీశ్రీశ్రీ గొల్ల కేతమ్మ బలిజమేడలమ్మ సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ (జాతర) మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, కౌన్సిలర్ జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, నాయకులు పిట్ల క్రిష్ణ, వీర స్వామి, సంతోష్ గౌడ్, శ్రీశైలం, మల్లేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీర్ సావర్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన గోవింద్ రాఠి



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ఃదామోదర్ వీర్ సావర్కర్ 58వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం కాచిగూడ చౌరస్తాలోని వీర్ సావర్కర్ విగ్రహానికి బి.జె.పి. సీనియర్ నేత గోవింద్ రాఠి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పోషించిన పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రమేష్జీ,డా. కృష్ణమూర్తి, పరమేశ్వరి, జి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మార్త రమేష్కు ఎక్సలెన్సీ అవార్డు



హైదరాబాద్ మేజర్ న్యూస్:అతిధి జాతియ మాసపత్రిక దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వివిధ రంగాలలో విశేషమైన సేవలు అందిస్తున్న వారికి సోమవారం రవీందభ్రారతిలో ఎక్సలెన్సీ అవార్డులు అందజేశారు. అందులో భాగంగా వైద్యరంగంలో విశేషమైన సేవలందిస్తున్న డాక్టర్ మార్త రమేష్ కు ముఖ్యఅతిథి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ఎక్సలెన్సి అవార్డు ప్రదానం చేశారు.